TGTEL/25/A3750
... నిజమే ...
# నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 51 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . గురువారం 08 జనవరి 2026 వెల 4:00

## మరో కీలక అంతరిక్ష ప్రయోగానికి
# ఇస్రో శ్రీకారం



**హైదరాబాద్, జనవరి 07 (నిజాయితీ) :** ఈ శాటిలైట్ చాలా స్పెషల్.. పీఎస్ఎల్వీ సీ62 / ఈఓఎస్-ఎన్1' మిషన్‌ను జనవరి 12 ఉదయం 10.17 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కొత్త సంవత్సరాన్ని మరో కీలక అంతరిక్ష ప్రయోగంతో ప్రారంభించేందుకు సిద్ధమైంది. భూమి పరిశీలనకు ఉపయోగపడే అత్యాధునిక ఉపగ్రహాన్ని తన విశ్వసనీయ రాకెట్ పీఎస్ఎల్వీ ద్వారా కక్ష్యలోకి పంపనుంది. 'పీఎస్ఎల్వీ సీ62 / ఈఓఎస్-ఎన్1' మిషన్‌ను జనవరి 12 ఉదయం 10.17 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. ఈ మిషన్‌లో ప్రయోగించబోయే ఈఓఎస్-ఎన్1 హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం కావడం విశేషం. ఇది భూమిపై ఉన్న వస్తువుల ఆకారాలు, రంగులే కాకుండా వందలాది సూక్ష్మ తరంగదైర్ఘ్యాల ద్వారా వాటి స్వభావాన్ని గుర్తించే సామర్థ్యం కలిగి ఉంటుంది. భూమి ఉపరితలంపై ఉన్న ఖనిజాలు, పంటలు, నీటి వనరులు, భూభాగ వినియోగం వంటి అంశాలను మరింత ఖచ్చితంగా విశ్లేషించడానికి ఈ ఉపగ్రహం ఉపయోగ పడనుంది. ఈ ప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 18 చిన్న ఉపగ్రహాలను కూడా పీఎస్ఎల్వీ ద్వారా కక్ష్యలోకి పంపనున్నారు. ఇవి భారతదేశంతో పాటు అంతర్జాతీయ వినియోగదారులకు చెందినవిగా ఉన్నాయి. ఇస్రోకు చెందిన పారిశ్రామిక భాగస్వామి న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) ద్వారా ఈ ప్రయోగ సేవలను మార్కెట్ చేస్తున్నారు. ఇప్పటివరకు ఎన్ఎస్ఐఎల్ పీఎస్ఎల్వీ, ఎల్వీఎం3, ఎస్ఎస్ఎల్వీ రాకెట్ల ద్వారా మొత్తం 137కు పైగా కస్టమర్ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించింది.

# మేడారం జాతరకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు..
## ఉమ్మడి కరీంనగర్ నుంచి 700 ప్రత్యేక బస్సులు..!




**కరీంనగర్, జనవరి 07 (నిజాయితీ) :** మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ 700 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. మూడు లక్షల భక్తులకు సురక్షత ప్రయాణం కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆసియాలోనే అతిపెద్ద వనజాతరగా పేరొందిన మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతరకు భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సురక్షతమైన ప్రయాణ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక బస్సు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పి.రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఈసారి జాతరకు మొత్తం 700 ప్రత్యేక బస్సులను సమర్థంగా వినియోగించనున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ హెడ్‌క్వార్టర్స్ నుంచి 140 బస్సులు, పెద్దపల్లి నుంచి 175, మంథని నుంచి 170, గోదావరిఖని నుంచి 115, హుజురాబాద్ నుంచి 50, హుస్నాబాద్ నుంచి 50 బస్సులు మేడారం జాతరకు సేవలందించనున్నాయని తెలిపారు.

## ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకలకు సాధారణ మహిళకు ఆహ్వానం



**వరంగల్ జనవరి 07 (నిజాయితీ) :**దేశ రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలను కల్లారా చూడాలని మనలో చాలామందికి ఉంటుంది. అక్కడికి వెళ్లాలన్నా అక్కడ జరిగే వేడుకలు ప్రత్యక్షంగా చూడాలన్న అందరికీ సాధ్యం కాదు.కానీ తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ కు చెందిన ఓ మహిళకు అరుదైన గౌరవం దక్కింది.ప్రత్యక్షంగా ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే గణతంత్రవ దినోత్సవ వేడుకలకు ఆహ్వానం అందింది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలను కల్లారా చూడాలని మనలో చాలామందికి ఉంటుంది. అక్కడికి వెళ్లాలన్నా అక్కడ జరిగే వేడుకలు ప్రత్యక్షంగా చూడాలన్న అందరికీ సాధ్యం కాదు.కానీ తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ కు చెందిన ఓ మహిళకు అరుదైన గౌరవం దక్కింది.ప్రత్యక్షంగా ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే గణతంత్రవ దినోత్సవ వేడుకలకు ఆహ్వానం అందింది.దేశ రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలను కల్లారా చూడాలని మనలో చాలామందికి ఉంటుంది. అక్కడికి వెళ్లాలన్నా అక్కడ జరిగే వేడుకలు ప్రత్యక్షంగా చూడాలన్న అందరికీ సాధ్యం కాదు.కానీ తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ కు చెందిన ఓ మహిళకు అరుదైన గౌరవం దక్కింది.ప్రత్యక్షంగా ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే గణతంత్రవ దినోత్సవ వేడుకలకు ఆహ్వానం అందింది. ప్రభుత్వం వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన మహిళలను ప్రోత్సహించడానికి వారిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానిస్తుంది. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలకు మహిళలను ఆహ్వానిస్తుంది. దేశ నిర్మాణంలో వారి పాత్రను గుర్తించడం, జెండర్ సమానత్వం,సాధికారతను చాటడం ముఖ్యంగా రక్షణ రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని సైనిక దళాలలో వారి ప్రాతినిధ్యాన్ని సాంస్కృతిక ప్రదర్శనలలో వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఈ వేడుకలను ఒక వేదికగా ఉపయోగిస్తారు.




# ఈవీఎం గోదాము తనిఖీ
## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జనవరి 07 (నిజాయితీ) :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెలా నిర్వహిస్తున్న ఈవీఎం గోదాము తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎంలు, వాటి భద్రతకు ఏర్పాటు చేసిన పటిష్టమైన ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అలారం వ్యవస్థ, లాక్స్, సీల్స్ తదితర సాంకేతిక అంశాలను సవివరంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని పేర్కొన్న జిల్లా కలెక్టర్, గోదాము పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీలు నిర్వహించాలని, ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గోదాములో ప్రవేశానికి సంబంధించి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, రిజిస్టర్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు.
జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ రవికుమార్ సిబ్బంది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## చేవెళ్లలో డ్రైవర్ నిర్లక్ష్యం...
# కారును ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు
### ఆదెబ్బతో ముందుగా వెళ్తున్న టిప్పర్‌ను ఢీ కొట్టిన కారు




**రంగారెడ్డి, జనవరి 07 (నిజాయితీ) :** ఆర్‌టిసి బస్సు అదుపుతప్పి ముందుగా వెళ్తున్న కారును ఢీకొట్టింది. కారు తన ముందున్న టిప్పర్ ను ఢీకొట్టింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆలూర్ గేట్ సమీపంలోని పరిగి డిపోకు చెందిన ఆర్ టిసి బస్సు అదుపు తప్పి ముందున్న కారును ఢీకొట్టింది. కారు తన ముందున్న టిప్పర్ ను ఢీకొట్టడంతో పలువురు గాయపడ్డారు. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. ఆర్ టిసి డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్సు పరిగి నుంచి హైదరాబాద్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. రెండు రోజుల క్రితం పరిగి డిపోకు చెందిన బస్సు రంగాపూర్ సమీపంలోని అతివేగంతో వచ్చి ఆటోను ఢీకొన్న విషయం తెలిసిందే. చేవెళ్లలో నిరంతరం బస్సు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్న విషయం విధితమే.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# కాంగ్రెస్ నాయకులు 30 శాతం కమిషన్ మింగేస్తున్నారు
## ఖమ్మం పర్యటనలో కేటీఆర్ ఫైర్

**ఖమ్మం, జనవరి 07 (నిజాయితి) :**



కాంగ్రెస్ నాయకులు 30 శాతం కమిషన్ మింగేస్తున్నారు: ఖమ్మం పర్యటనలో కేటీఆర్ ఫైర్ ఖమ్మం జిల్లాలో కేటిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సర్వభ్రష్టంగా విమర్శించారు. ముగ్గురు మంత్రులు 30 శాతం కమిషన్ వసూలు చేస్తున్నారని, అలీ బాబా నాయకత్వం వహిస్తున్నారని ఆరోపించారు.

ఖమ్మం జిల్లాలో నూతన సర్పంచులతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇది పూర్తిగా "సర్వభ్రష్ట ప్రభుత్వం" అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమిషన్లు దండుకుంటున్నారని, ఇక్కడ "30 శాతం ట్యాక్సు రాజ్ నడుస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో మధిరలో భట్టి విక్రమార్క గ్యారంటీ కార్డులు పంచి, వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పారని గుర్తుచేశారు. "వంద రోజులు పోయాయి.. రెండేళ్లు గడిచాయి.. ఇప్పుడు ఆ గ్యారంటీ కార్డులను ఎక్కడ పెట్టుకోవాలి?" అని సూటిగా ప్రశ్నించారు. అలవిగాని హామీలిచ్చి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేశారన్నారు. జిల్లాలోని మంత్రులను ఉద్దేశించి "వీళ్లు ముగ్గురు మొనగాళు కాదు.. ముగ్గురు మోసగాళ్లు" అని విమర్శించారు. ఈ మోసగాళ్లకు పైన అసలైన నాయకుడు "అలీ బాబా" ఉన్నారంటూ పరోక్షంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఖమ్మం జిల్లా రైతాంగం కోసం సీతారామ ప్రాజెక్టును నిర్మించి 7.5 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించేలా కృషి చేశారని కేటీఆర్ ప్రస్తావించారు. కేసీఆర్ అప్పులు తెచ్చినా, వాటితో ప్రాజెక్టులు కట్టి ఆస్తులు సృష్టించారని ప్రజలకు వివరించారు. కానీ ఈ రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, కేవలం వసూళ్లపైనే దృష్టి పెట్టారని మండిపడ్డారు.

ఈ పర్యటనలో భాగంగా కేటీఆర్ నిర్వహించిన భారీ రోడ్ షోకు కార్యకర్తలు పోటెత్తారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లతో ఆత్మీయ సమ్మేళనం జరిపి వారిని ఘనంగా సన్మానించారు. కొత్తగూడెంలో జరిగే పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేత రేగా కాంతారావు పిలుపునిచ్చారు. కేటీఆర్ పర్యటనతో ఖమ్మం రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. తాజా పరిణామాలు జిల్లాలో పాలిటిక్స్ ను "బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెసు అన్నట్లుగా మార్చేశాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఉత్సవ విగ్రహాలకు
## వెండి కిరీటాలు సమర్పణ

**నాగర్‌కర్నూల్, జనవరి 07 (నిజాయితి) :**



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం గోవింద క్షత్రం నందలి శ్రీ సీతారాముల, లక్ష్మణ హనుమత్ విగ్రహాలకు బైసాని రమాదేవి సత్యనారాయణ దంపతులు 20 తులాల వెండి కిరీటాలు చేయించి ఆలయ కమిటీకి అందించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, రమణ కుమార్ ప్రశాంత్ రెడ్డి సుధీర్ సురేష్ దయాకర్ రెడ్డి దశరథం ప్రసాద్ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు పాల్గొన్నారు. ఉత్సవ విగ్రహాలకు వెండి కిరీటాలు సమర్పించుకున్న భుక్తుల కుటుంబానికి స్వామివారి కృపాకటాక్షలు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తూ అర్చకులు శ్రీకాంతాచార్యులు ఆశీర్వాదం చేశారు.



# మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా పకడ్బందీగా చేపట్టాలి,




**నాగర్‌కర్నూల్, జనవరి 07 (నిజాయితి) :**
బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని, జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణ, ఇతర సంబంధిత అంశాలపై ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్, దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ..... మూడు మున్సిపాలిటీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను వార్డుల వారీగా పకడ్బందీగా రూపొందించాలని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్ణీత తేదీల్లో ఎలక్ట్రోరల్ జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటర్ల జాబితా తయారీ, సిబ్బంది శిక్షణ వంటి అంశాలపై ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

మున్సిపాలిటీల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ఓట్ల లెక్కింపు కేంద్రాలను ముందుగానే గుర్తించి, అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు సులభంగా చేరుకునేలా ఉండాలని, గుర్తింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటర్ల జాబితా తయారీ, రిజర్వేషన్ విధానం తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ కులంకషంగా చర్చించారు. ప్రతి మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాల్లో నామినేషన్ ప్రక్రియ, పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించేలా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాలని, ముందస్తు ప్రణాళికతో పనిచేసి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల రిజర్వేషన్లను నిబంధనల ప్రకారం ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మున్సిపాలిటీల వార్డుల వారీగా వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని, ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

# మానిటరింగ్ టీంల సందర్శన

**తెల్కపల్లి, జనవరి 07 (నిజాయితి) :**
తెలకపల్లి మండలంలో కమ్మరెడ్డిపల్లి గౌరెడ్డిపల్లి సిపిఎస్ జిపిఎస్ తెల్కపల్లి పాఠశాలలను జిల్లా టీంలు ఈ నాలుగు పాఠశాలలను సందర్శించడం జరిగింది ఈ టీంలో రఘురామారావు విజయలక్ష్మి తో పాటు మన మండల విద్యాధికారి శ్రీ బషీర్ అహ్మద్ కూడా సందర్శించడం జరిగింది అన్ని పాఠశాలల్లో రికార్డులు పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరియు అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలన చేయడం జరిగింది మండల విద్యాధికారి మాట్లాడుతూ ఇంకా అన్ని పాఠశాలలను మండల టీములు పరిశీలిస్తారని అన్ని రికార్డులు పరిశీలన చేస్తారని దీనికి అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు సహకరించాలని మండల ఉపాధ్యాయులను కోరడం జరిగింది



# ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ కు షోకాజ్ నోటీస్

**నాగర్‌కర్నూల్, జనవరి 07 (నిజాయితి) :**



పాఠశాల విధులకు అనధికారికంగా గైర్హాజరవుతూ, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంజయ్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ కు బుధవారం షోకాజ్ నోటీస్ జారీ చేయాలని నాగర్ కర్నూల్ మండల విద్యాశాఖాధికారి భాస్కర్ రెడ్డిని ఆదేశించిన నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ గత రెండు మాసాల క్రితం డి ఈ ఓ తనిఖీ చేసిన సందర్భంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ గైర్హాజర్ పై మెమోను జారీ చేయగా, బుధవారం మరోమారు ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలోనూ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు శేఖర్ అనధికారికంగా గైరహాజరైనందుకు శేఖర్ కు షోకాస్ నోటీస్ జారీ చేసి, రెండు రోజుల్లో వివరణ కోరాలని, ప్రధానోపాధ్యాయుడి వివరణ ఆధారంగా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ భాస్కర్ రెడ్డిని డిఈవో ఆదేశించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాఠశాలల విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ ఈ సందర్భంగా హెచ్చరించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల ముఖ హాజరు వివరాలను డీఈవో పరిశీలించారు

# సాధికారతపై శిక్షణ – డిఇఒ




**నాగర్‌కర్నూల్, జనవరి 07 (నిజాయితి) :**
నాగర్‌కర్నూల్ వనపర్తి జిల్లాలకు చెందిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రత్యేకాధికారుల సామర్థ్యాభివృద్ధి లక్ష్యంగా జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలనా సంస్థ (నీపా) ఆధ్వర్యంలో 5 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను బుధవారం రాష్ట్ర బాలిక సమగ్ర అభివృద్ధి అధికారిని డాక్టర్ హెచ్. శిరీష, నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెండర్ ఈ కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్ శిరీష మాట్లాడుతూ....సమగ్ర శిక్ష పథకం కింద పనిచేస్తున్న కేజీబీవీలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. కేజీబీవీల నిర్వహణ, విద్యా ప్రమాణాల అమలు, విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, పరిశుభ్రత, వసతి గృహాల నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేకాధికారుల నైపుణ్యాలను మరింత బలోపేతం చేయడం ఈ శిక్షణా కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యంగా డాక్టర్ హెచ్ శిరీష పేర్కొన్నారు. నేటినుండి ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ తరగతులను అందిస్తున్నట్లు ఆమె తెలిపారుఐదు రోజులపాటు ఈ శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను కేజీబీవీలు అమలుపరిచి విద్యార్థుల అభ్యున్నతికి మరింతగా కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రత్యేక అధికారుల అనుభవాలను పంచుకోవడం, సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను తెలుసుకోవడం, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం వంటి అవకాశాలు, ఈ శిక్షణా కార్యక్రమం బాలికల విద్యా ప్రగతి మరియు సాధికారతకు దోహదపడుతుందని, కేజీబీవీల నిర్వహణలో మరింత నాణ్యత మరియు పారదర్శకతను తీసుకువస్తుందని ఆమె ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ...కస్తూర్బా బాలికల విద్యాభివృద్ధి తో పాటు ఆరోగ్యం, సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా, ఆధునిక పద్ధతులను అవలంబించుకునేలా ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని నేర్చుకున్న ప్రతి అంశాలను కేజీబీవీలు అమలు చేసి కేజీబీవీల అభివృద్ధికి మరింతగా దోహదపడేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ జెండర్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి, వనపర్తి జిసిడిఓ శుభలక్ష్మి, నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు సూర్య చైతన్య, సూర్యాపేట జిసిడిఓ పూల్లమ్మ, సిద్దిపేట జిసిడిఓ నర్మద, పద్మా, సూర్య కల, సీఎంఓ బరపటి వెంకటయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెండు జిల్లాల కస్తూరిబా బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు తదితరులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

# ఈ నెల 12న ఉద్యమకారుల రౌండ్ టేబుల్‌సమావేశం

### – తెలంగాణ జేఏసీ మీడియా ఇన్‌చార్జ్



**అచ్చంపేట, జనవరి 07 (నిజాయితి) :** ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు విషయం ప్రధాన ఎజెండా అంశంతో ఈనెల12న అచ్చంపేట మున్సిపల్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలంగాణ జేఏసీ అచ్చంపేట మీడియా ఇంచార్జి మహబూబ్ అలి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పింఛన్లు తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించనున్న ఈ సమావేశానికి ఏలాంటి అపోహలకు తావీయకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారందరూ విధిగా హాజరు కావాలని, ఉద్యమ సమయంలో మద్దతుగా నిలిచిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ తప్పనిసరిగా హాజరై తగిన సూచనలు చేయాలని ఈమేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి ఆరోగ్య పరికారాల అందజేత.....

### దాతృత్వం చాటుకున్న నర్సింగ్ అధికారి ఉమా దేవి...

### జి.జి.హెచ్.డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్.

**నాగర్‌కర్నూల్, జనవరి 07 (నిజాయితి) :**



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ అధికారి ఏ.ఉమాదేవి పలు వార్డులకు రోగుల కొరకు నిత్య ఆరోగ్య సేవలకు అవసరమైన ఆరోగ్య పరికారాలను బుధవారం నాడు అందజేసి దాతృత్వం చాటుకున్నదని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ అన్నారు. ప్రతిరోజు గర్భిణీలకు అవసరమైన డాప్లర్ మెషీన్ పరికరం గైనిక్ వార్డుకు అందజేశారు. నవజాత శిశువులకు,చిన్నారులకు అవసరమైన ఇన్ఫాంట్ వేయిన్ ఐడెంటిఫైడ్ మిషన్ పి.ఐ.సి.యు.వార్డుకు మరియు ఆర్థోపెడిక్ వార్డుకు నిత్యం అవసరమైన సిల్వర్ వాకర్ స్టాండ్ ను నర్సింగ్ అధికారి ఏ.ఉమాదేవి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు,తోటి సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సుప్రియ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ గౌడ్ ,డాక్టర్ రాజు, నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, హెడ్ నర్సులు పద్మ,అమృత, నిర్మల,నర్సింగ్ అధికారి ఎం.ఆనంద్ కుమార్,ఇతర నర్సింగ్ అధికారులు,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవిత రాజీనామా, కొత్త పార్టీ ఏర్పాటుపై

## గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు...



**హైదరాబాద్, జనవరి 7 (నిజాయితీ) :** కవిత తన వద్దకు వచ్చి విజ్ఞప్తి చేయడంతో రాజీనామాను ఆమోదించినట్లు వెల్లడిభావోద్వేగంతో రాజీనామా చేసినప్పుడు కొంతకాలం వేచి చూస్తామన్న ఛైర్మన్రాష్ట్రంలో కొత్త పార్టీలు పెట్టాల్సిన అవసరం లేదన్న గుత్తా సుఖేందర్ రెడ్డితెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయటం, ఆమె నూతన పార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించటంపై తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కవిత తనను కలిసి విజ్ఞప్తి చేయడంతో రాజీనామాను ఆమోదించినట్లు తెలిపారు. భావోద్వేగంతో రాజీనామా చేసిన సందర్భాలలో కొంతకాలం వేచి చూస్తామని ఆయన అన్నారు. కవిత విషయంలోనూ అదే జరిగిందని పేర్కొన్నారు.కవిత నూతన పార్టీ ఏర్పాటు ప్రకటనపై ఆయన స్పందిస్తూ, రాష్ట్రంలో కొత్తగా పార్టీలు పెట్టవలసిన అవసరం లేదని అన్నారు. కొత్త పార్టీ వచ్చినా మనుగడ సాగించడం కష్టమని అభిప్రాయపడ్డారు. గతంలో అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని గుర్తు చేశారు.ఏ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపడతారనే దానిపై స్పష్టత లేదని ఆయన అన్నారు. జనాభా ప్రాతిపదికన జరిగినా దక్షిణాది రాష్ట్రాలకు నష్టమే వాటిల్లుతుందని అభిప్రాయపడ్డారు. హిల్ట్ పాలసీ గురించి మాట్లాడుతూ, ఈ విధానం ద్వారా ఎవరికీ ఎలాంటి నష్టం జరగదని హామీ ఇచ్చారు. కాలుష్యం నివారణకు పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయిం తీసుకుందని తెలిపారు. ఉపాధి హామీ

## గ్రామాభివృద్ధికై కృషి చేస్తాం




**మాడ్గుల, జనవరి 7 (నిజాయితీ) :** ఆర్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బుధవారం మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు ఆయనతో మాట్లాడారు.అదేవిధంగా ఈ నెల 14వ తేదీన ఉప్పల వెంకటేష్ గారి పుట్టినరోజు సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజాసేవలో ఆయన చేస్తున్న సేవలను నాయకులు ఈ సందర్భంగా ప్రశంసించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు తాగునీటి సరఫరా, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో తమవంతు బాధ్యతగా పనిచేస్తామని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో ఐక్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ ఏర్పుల శివలింగం, దండు కరుణాకర్, యాచారం శంకర్ గౌడ్, బుర్రి శ్రీనివాస్, సీత నరేష్, జంపుల మల్లేష్, తోలు బికయ్య, ఏర్పుల నాగరాజ్, ఏర్పుల నగేష్, ఏ. నగేష్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ జోరులో తెలంగాణ..

# ల్యాప్‌టాప్‌ల వినియోగంలో దేశంలోనే టాప్!

**హైదరాబాద్, జనవరి 7 (నిజాయితీ) :** పట్టణ గృహాల్లో ల్యాప్‌టాప్‌ల వినియోగంలో దేశంలోనే మొదటి స్థానండ్యూరబుల్ గూడ్స్ కొనుగోలులో మహారాష్ట్ర తర్వాత రెండో స్థానంమొబైల్ ఫోన్ల విప్లవంతో తగ్గుతున్న టీవీ ప్రాధాన్యతమూతపడే దిశలో కొన్ని వినోద ఛానళు ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి నివేదికలో ఆసక్తికర అంశాల వెల్లడిసాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. దేశవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లోని గృహాల్లో అత్యధికంగా ల్యాప్‌టాప్‌లు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. గత పదేళ్లలో 10 శాతంగా ఉన్న ల్యాప్‌టాప్‌ల వినియోగం ప్రస్తుతం 19 శాతానికి చేరుకుంది. ఐటీ విస్తరణ, డిజిటల్ వర్క్ కల్చర్, విద్యా అవసరాలే ఈ వృద్ధికి ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి 'చేంజెస్ ఇన్ డ్యూరబుల్ గూడ్స్ ఓనర్షిప్ ఇన్ ఇండియా' పేరుతో తాజా నివేదికను విడుదల చేసింది.ఖర్చులోనూ మనమే మేటిదీర్ఘకాలిక వినియోగ వస్తువుల (డ్యూరబుల్ గూడ్స్)పై ఖర్చు చేయడంలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. మహారాష్ట్రలో సగటు వ్యక్తి ఖర్చు రూ. 1,191 ఉండగా, తెలంగాణలో రూ. 1,022గా నమోదైంది. రాష్ట్రంలోని పట్టణాల్లో 63 శాతం మందికి సొంత వాహనాలు ఉండగా, 58 శాతం ఇళ్లలో ఫ్రిజ్‌లు, 45 శాతం



ఇళ్లలో ఎయిర్ కూలర్లు ఉన్నాయి. అయితే వాషింగ్ మెషీన్ల వినియోగం మాత్రం 33 శాతానికే పరిమితం కావడం గమనార్హం.కర్ణాటకను మించిన వృద్ధిటెక్ హబ్‌గా పేరున్న కర్ణాటకలో ల్యాప్‌టాప్ వినియోగ వృద్ధి 2 నుంచి 3 శాతానికే పరిమితం కాగా, తెలంగాణలో ఇది ఏకంగా 9 శాతం పెరగడం విశేషం. ఇది రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు, ఉత్పాదకత మెరుగుదలకు నిదర్శనమని నివేదిక పేర్కొంది. కాగా, మొబైల్ ఫోన్ల వినియోగం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అన్వయించుకుని నిత్యావసరంగా మారింది.తగ్గుతున్న టీవీల ప్రభమొబైల్ డేటా చౌకగా లభించడం, ఓటీటీల హవా పెరగడంతో టీవీల ప్రాధాన్యం క్రమంగా తగ్గుతోంది. తెలంగాణలోని పట్టణాల్లో 80 శాతం, గ్రామాల్లో 60 శాతం మందికి టీవీలు ఉన్నప్పటికీ, వినోదం కోసం మొబైల్ ఫోన్లకే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. యాడ్స్ గోల లేకపోవడం, నచ్చిన సమయంలో నచ్చిన కంటెంట్ చూసే వీలుండటంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మొబైల్స్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మార్పుల వల్ల నిర్వహణ భారం పెరిగి కొన్ని వినోద ఛానళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణకు నిత్యం ఇతర రాష్ట్రాల నుండి కూరగాయల దిగుమతి.

- ఆందోళనకరంగా కూరగాయల సాగు.
- తెలంగాణలో తప్పనిసరిగ కూరగాయల సాగు పెంచాల్సిన పరిస్థితి: కేవీఎన్ రెడ్డి




**హైదరాబాద్, జనవరి 7 (నిజాయితీ) :** తెలంగాణకు నిత్యం మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి కూరగాయలు దిగుమతి అవుతున్నాయని కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి తెలిపారు. గుజరాత్ నుంచి పుదీనా తెచ్చుకుంటున్న పరిస్థితి రాష్ట్ర వ్యవసాయ స్థితిని చూపిస్తోందన్నారు.ప్రణాళికాబద్ధంగా ముందుకు పోకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. కోదండరెడ్డి దూరదృష్టితో రాష్ట్రంలో కూరగాయల సాగు పెంచాలని సూచిస్తున్నారని తెలిపారు.యాచారంలో పైలట్ ప్రాజెక్టు కింద మూడు గ్రామాల్లో వెయ్యి ఎకరాల్లో కూరగాయల సాగు ప్రారంభమైందని చెప్పారు. రైతులు వరితో పాటు కూరగాయలు, ఇతర పంటలు సాగు చేయడంతో పాటు పశు పోషణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పంట మార్పిడి విధానం అమలు చేస్తేనే రైతులు ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు.

# జెన్కో యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగర్‌కర్నూల్, జనవరి 7 (నిజాయితీ) :** ఏఐటీయూసీ హెచ్ -64 జెన్కో యూనియన్, ఏఐటియుసి క్యాలెండర్ను పవర్ హౌస్, కన్ఫరెన్స్ హాల్ లో ఆదినారాయణ ఎస్ఈ/0&ఎం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం స్వీట్స్ పంచడం జరిగింది,క్రిష్ణగిరి, గ్రామం అమ్రాబాద్ మండలం, లోని జెన్కో పవర్ హౌస్ లో ఏఐటీయూసీ హెచ్ - 64 క్యాలెండర్ లను ఏఐటీయూసీ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకరు, శ్రీ కుమార్ గౌడ్, డి ఈ , గోపాల్ డి ఈ జనరల్ పాల్గొని ఆవిష్కరించారు, అనంతరం ఏఐటీయూసీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 తేదీన ఏఐటీయూసీ ఆవిర్భవించింది, భారతదేశానికి స్వతంత్రం పూర్వమే అనేక కార్మిక చట్టాలను సాధించడం జరిగింది, భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి ప్రశ్నించే తత్వాన్ని అన్ని వర్గాల కార్మిక సంఘాలకు సంఘాలుగా ఏర్పాటు చేయడానికి హక్కు కల్పించింది, సమాన పనికి సమాన వేతనం కావాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని కార్మికులకు ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని కార్మికులకు 57 సంవత్సరాల్లో నిండిన తర్వాత పింఛన్ సౌకర్యం కల్పించాలని సంపూర్ణ భారతదేశానికి స్వతంత్రం కావాలని మొట్టమొదటిసారిగా నినాదం ఎత్తుకొని భారత దేశ స్వతంత్రం కోసం ఎంతో మందిని ప్రాణ త్యాగాలు చేశారు, గ్రామపంచాయతీ కార్మికుల నుంచి ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం కార్మికుల, ఆస్పత్రి కార్మికుల, రైల్వే కార్మికుల, సింగరేణి బొగ్గు గని కార్మికుల, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, జెన్కో ఆర్టిజన్స్, ఆర్టీసీ, బిఎస్ఎన్ఎల్, ఈజీఎస్, లోడింగ్ అన్ లోడింగ్ హమాలి వర్కర్స్, చాటకూలి, మున్సిపల్ వర్కర్స్, పోస్ట్ ఆఫీస్, భవన నిర్మాణ కార్మికులు కర్షకులు రైతు ల ఇంకా ఎంతో మంది కార్మికుల కోసం నిరంతరం ఎన్నో పోరాటాలు చేసి హక్కులను సాధిస్తే 44 చట్టాలను సాధిస్తే ఇప్పుడున్న బిజెపి ఎన్డీఏ సర్కార్ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గారు 44 చట్టాలను రద్దు చేసి నాలుగు కోట్లుగా తీసుకొచ్చి దాన్ని కూడా ఇప్పుడు వ్యక్తి వేసే కార్యక్రమం తీసుకున్నాడు, ఆనాడు పోరాటాల త్యాగ ఫలితంగా వచ్చిన హక్కులను హిందీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ హక్కులను కదరాసిందని ఆయన అన్నారు, కాబట్టి హక్కులను హరించి బడ పెట్టుబడుదారి పారిశ్రామికతలకు అప్పజెప్పడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నది,అందుకనే కార్మికులు ఏకమై హక్కులను భంగం కలగకుండా పోరాటాల ద్వారా మళ్లీ 44 చట్టాలను సాధించుకోవాలని మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జెన్కో హెచ్ - 64యూనియన్ అధ్యక్షుడు కార్యదర్శి లు ఎం రామయ్య, బి,లక్ష్మయ్య, విశ్వ కుమార్, బి, శంకర్, సిహెచ్,శ్రీను, పి మల్లికార్జున్, ఆర్ రామసుబ్బయ్య,, పి,మల్లికార్జునరావు, ఎస్.కె మబుల్ భాష, ఎస్.కె అబ్దుల్ ఖాదర్, తదితర కార్మికులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ సమస్యలపై మార్చ్ టు పార్లమెంట్ ధర్నా : ఎస్ టి యు

**నాగర్‌కర్నూల్, జనవరి 07 (నిజాయితీ) :** బుధవారం రోజు అమ్రాబాద్ పదరా మండలాలలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు వడ్డే హనుమంత రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రావుతో కలిసి డిల్లీ మార్చ్ టు పార్లమెంట్ ధర్నా కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5న చేపట్టనున్నట్లు వారు తెలిపారు. డిమాండ్స్:- ఆగస్టు 2010 దానికంటే ముందు నియామకమై సర్వీసులో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలి. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి పాఠశాలల విలీన ప్రక్రియ నిలిపివేయాలి బోధన తప్ప టీచర్లకు ఇతర పనుల నుంచి తప్పించాలి వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి అమ్రాబాద్, పదర మండలాల అధ్యక్ష కార్యదర్శులు నరేందర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ యాదమ్మ మల్లేష్ లతో కలిసి వివిధ పాఠశాలలలో డైరీ క్యాలెండర్లను విడుదల చేస్తూ వంకేశ్వరం స్కూల్ కాంప్లెక్స్ యందు పై డిమాండ్లు చేశారు.



## రైతాంగానికి యూరియానీ ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్

- కమిషన్లలో మంత్రులు బిజీ.
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.



**ఖమ్మం, జనవరి 7 (నిజాయితీ) :** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి కనీసం యూరియా కూడా సక్రమంగా ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం దయనీయ స్థితికి చేరిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రజల సమస్యలను పక్కనపెట్టి ప్రతి పనిలో 30 శాతం కమిషన్లు దండుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కనీసం రైతులకు అవసరమైన యూరియాను కూడా సరఫరా చేయలేని మంత్రులు కమిషన్ల విషయంలో మాత్రం ముందున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులకు ఏర్పాటు చేసిన సన్మాన సభలో కేటీఆర్ మాట్లాడారు. జిల్లాకు డిప్యూటీ సీఎం సహా ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో యూరియా కొరత లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత లైన్లు, ఇబ్బందులు పెరిగాయని అన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, రైతులు, పేదలకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలన్నారు.పార్టీని వీడుతున్న వారి గురించి ఆందోళన అవసరం లేదని, యువతకు, కొత్తవారికి అవకాశాలు ఇచ్చి నాయకులుగా తయారు చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# త్వరలోనే పేరూరు ప్రాజెక్టు కాలువ పనులు



**రాప్తాడు(అనంతపురం):** పేరూరు ప్రాజెక్టు కాలువ పనులను ఈ నెలలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గంగులకుంటలో మంగళవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి ఆమె హాజరయ్యారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు, హద్దురాళ్లపై జగన్ తన బొమ్మ వేసుకునేందుకు చూపిన శ్రద్ధ భూసమస్యల పరిష్కారంపై చూపలేదని విమర్శించారు. పేరూరు ప్రాజెక్టు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, జగన్ పత్రిక కథనాలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా నీరు అందించే పనులకు 2018లో టీడీపీ ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదే ఏడాది పనులు ప్రారంభించామని, రైతుల నుంచి భూమి సేకరించామని అన్నారు. కొంతవరకూ రైతులకు పరిహారం కూడా ఇచ్చామన్నారు. ఆ తర్వాత ఆరు నెలలకే వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైందన్నారు. గత ఐదేళ్లలో ప్రాజెక్టు విషయంలో తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇక్కడున్న తోపు ఏదో చేస్తా మంటూ జగన్ రెడ్డితో చేయించారని అన్నారు. ఉన్న రిజర్వాయర్లను రద్దు చేసి మరో రెండింటిని తీసుకొచ్చారని మండిపడ్డారు. భూములిచ్చిన రైతులకు పరిహారం త్వరలో ఇస్తామని తెలిపారు.

# అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభించిన మంత్రి నారాయణ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రైతులకు మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. ఇవాళ రెండో విడత భూ సమీకరణ ప్రారంభంకాగా.. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌అబశ్రీశ్రీతో కలిసి పర్యటించారు.. భూ సమీకరణనను ప్రారంభించారు. ఈ క్రమంలో అమరావతి రైతులకు రుణమాఫీపై కీలక ప్రకటన చేశారు. గతంలో అమరావతి ప్రాంతంలో జరిగిన భూసమీకరణలో భాగంగా.. స్థానిక రైతులకు రుణమాఫీ చేశామని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ గుర్తు చేశారు. రైతులు తమ భూములపై తీసుకున్న రుణాలను గతంలో రూ.1.5 లక్షల వరకు ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. అయితే తాను ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని.. ఆయన దీనికి అంగీకరించారని మంత్రి నారాయణ తెలిపారు. ఈ నెల (జనవరి) 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. అయితే రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఇవాళ అమరావతిలో రెండో విడత భూ సమీకరణ మొదలైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఈ ప్రక్రియను ప్రారంభించారు. రాజధాని రైతుల నుంచి అంగీకార పత్రాలను తీసుకుంటున్నారు. ఏపీ ప్రభుత్వం 16,666.57 ఎకరాలను తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల నుంచి సేకరించనుంది. ఈ భూమిని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ పరిశ్రమలు,



రైల్వేట్రాక్, ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణాల కోసం సేకరిస్తున్నారు. రైతులకు కేటాయించే స్థలాల అభివృద్ధికి అమరావతి అథరిటీ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. లేఅవుట్లలో ముందుగా రెండు వరుసల రహదారులు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా రైతులకు వారి స్థలాలను అప్పగించాలని అధికారులు యోచిస్తున్నారు. అమరావతి అభివృద్ధిలో ఇది ఒక కీలకమైన అడుగు. వైఎస్సార్‌సీపీ గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లడం, వరల్డ్ బ్యాంక్‌కు నిధులు విడుదల చేయవద్దని లేఖలు రాయడం వంటివి ఆ పార్టీకి అలవాటుగా మారిందని శ్రావణ్ కుమార్ ఆరోపించారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారన్నారు. ఆయన చేసిన అన్యాయం పై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. రాజధానిలో రెండో విడత భూసమీకరణ సందర్భంగా వడ్డమానులో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చార న్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి సారించి.. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణను ఎమ్మెల్యే కోరారు. హరిశ్చంద్రపురం ఈనాం భూముల విషయం లోనూ ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. తాడికొండ నియోజ కవర్గంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన మూడు గ్రామా ల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి అన్నారు. భూ సమీకరణ కోసం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే, మంత్రిని స్థానిక రైతులు ప్రశ్నించారు.. అమరావతికి చట్టబద్ధతతో పాటుగా అభివృద్ధి పనులపై ప్రశ్నించారు. మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు..

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం సిట్ చేతికి ఆ రిపోర్ట్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్లకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌రిపోర్ట్ మంగళవారం కోర్ట్‌కు చేరింది. (బుధవారం) కోర్టు నుంచి ఆ రిపోర్టును సిట్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఆ రిపోర్ట్ ద్వారా ఏం బయటపడుతుందో అని నాయకులు, అధికారులు ఆందోళన చెటందుతున్నా ంలిక్కర్ స్కామ్ బయటపడటంతో గతంలో ఫోన్లను నిందితులు నాశనం చేశారు. ఆ ఫోన్లలోని డేటా, కాల్ రికార్డులు, డిలీట్ చేసిన ఫైల్స్ తదితర డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ విశ్లేషణ పూర్తయింది. ఆధునిక సాంకేతిక ద్వారా నాశనం అయిన డేటాను ఫోరెన్సిక్ టీమ్ రికవరీ చేసినట్టు సమాచారం. ఆ రిపోర్ట్ సిట్ చేతికి అందితే కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది ఈరిపోర్ట్ లిక్కర్ స్కామ్ కేసులో కీలకంగాఅవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పరిశీలించిన సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష

**అమరావతి, జనవరి 07:** పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులు పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు సైతం నీరు వెళ్లేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై ఉన్నతాధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు



రాజమండ్రి నుంచి నేరుగా న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు నాయుడు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని సీఎం చంద్రబాబు కోరే అవకాశం ఉందనే ఒక ప్రచారం సైతం సాగుతోంది. ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు.. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 11.00 గంటలకు ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ నుంచి ఆయన బయలుదేరి.. విజయవాడకు చేరుకుంటారు. అర్ధరాత్రి 1:30 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ పిల్.




**అమరావతి:** ఏపీ హైకోర్టులో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయొద్దని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి దాఖలు చేసిన పిల్‌ను ఏపీ హైకోర్టు పరిగణిలోకి తీసుకుంది. బుధవారం దీనిపై విచారణ జరిపిన హైకోర్టు మెడికల్ కాలేజీ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్లన్నింటినీ కలిపి ఒకేసారి విచారిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వంతో పాటు ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేసింది. అయితే పిల్‌లో వైసీపీ దాఖలు చేసిన పిల్‌లో కీలక అంశాలు ఉచింది. రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కలశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవాలని వైసీపీ పేర్కొంది. ఆయా కాలేజీల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం ఉండకూడదని కోరింది. ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా మెరుగైన వైద్యం అందించటానికి వీటి ఏర్పాటు చేసినట్టు వైసీపీ తెలిపింది. మెడికల్ కాలేజ్ ల నిర్వహణ బడ్జెట్ ప్రభుత్వానికి భారం లేకుండా అప్పటి ప్రభుత్వం విధానాలను రూపొందించిందని తెలిపింది. మెడికల్ కళాశాలల్లో కొన్ని సీట్లను మాత్రమే డొనేషన్ కి కేటాయించి ఆ డబ్బును ఆసుపత్రులకు వాడే విధంగా మార్గదర్శకాలు అప్పటి ప్రభుత్వం రూపొందించినట్టు తెలిపారు. అందుకే ప్రభుత్వం చేపట్టిన టెండర్ల ప్రక్రియ నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది. ౖూౖూ వల్ల వైద్య విద్య దూరం అవటమే కాకుండా విద్యా, వైద్యం పేద ప్రజలకు దక్కకుండా కొనుక్కునే పరిస్థితి వస్తుందని వైసీపీ పేర్కొంది.

# పవన్ కళ్యాణ్‌ను కలిసిన మధ్యప్రదేశ్ ఎంపీ పుంగనూరు నేతలపై ఫిర్యాదు

**పుంగనూరు :** పుంగనూరులో మధ్యప్రదేశ్ వాసుల సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అధికార యంత్రాంగం వారి కి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రాలు, ప్రాంతా లు వేరువేరైనా మనమంతా భారతీయులమని.. ఏ రాష్ట్రం వారు ఏ రాష్ట్రంలో అయినా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఎక్కడైనా పనులు చేసుకోవచ్చని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. స్థానికేతరుల పేరుతో అనుమతులు ఉన్నా పనులు చేయకుండా అడ్డు తగిలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసలు విషయానికి వస్తే.. బుధవారం రోజున వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాండ్లా ఎంపీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమాఽ శంలో ఎస్సీ, ఎస్టీల సంక్షమానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని సదుంలో మధ్య ప్రదేశ్



వాసులు గ్రానైట్ మైనింగ్ కోసం అనుమతులు పొందా రని, అయితే స్థానిక నాయకులు మైనింగ్ ప్రక్రియను అడ్డుకుంటున్నారని కులస్తే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ మైనింగ్ ఎలా చేస్తారంటూ బెదిరింపులకు దిగుతున్నారని పవన్ కళ్యాణ్ దృష్టికి తెచ్చారు. దీంతో ఈ వ్యవహారంపై పవన్ కళ్యాణ్ స్పందించారు. అలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడే వారి పట్ల కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. అనుమతులు ఉన్న వారు నిబంధనలు ప్రకారం మైనింగ్ చేసుకునే ప్రక్రియను అధికార యంత్రాంగం చూస్తుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. సదుంలో అనుమతులు పొందిన వారే మైనింగ్ చేసుకు నేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు మరోవైపు ఏపీలో తీర ప్రాంత అడవుల రక్షణతో పాటుగా ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి గ్రేట్ గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరు లోపు దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ విభాగాలతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు.

# నూటికి నూరు శాతం ఈ క్రాప్ చేస్తున్నాం: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:** గత ఏడాది మిర్చి సీజన్‌లో చాలా ఇబ్బందులు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఆ సమస్యలను పరిష్కరించి, ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం పెట్టామని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గత ఏడాది విపరీతంగా మిర్చి పండించారు. ధర అధికంగా ఉండటంతో ఎక్కువ సాగు చేశారు. ఈ ఏడాది ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తే మంచి ధరలు ఉంటాయో ఆ స్థాయిలోనే మిర్చి సాగు చేసేలా అవగాహన కల్పించమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. గత ఏడాది 1,90,000 హెక్టార్లలో సాగు చేస్తే ఈ ఏడాది 1,06,000 హెక్టార్లలో సాగు చేశారు. మొక్కజొన్న సాగుకు రైతులు వెళ్లారు. గత ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి పెట్టినా రుణాలు ఇవ్వలేదుఅబశ్రీశ్రీ. ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకున్న మిర్చికి రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి మిర్చి గుంటూరు యార్డుకు వస్తుంది. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలు రికార్డు చేస్తున్నాం. నూటికి నూరు శాతం ఈ క్రాప్ చేస్తున్నాం. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను పరిష్కరించాం. నల్లి తామర వైరస్ వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం' అని తెలిపారు.

# నేను ఇక పోటీ చేయను బీజేపీ ఎమ్మెల్యే కీలక నిర్ణయం

**ఏలూరు జిల్లా:** కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తన రాజకీయ భవిష్యత్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల నుంచి ఎప్పుడో విరమించుకోవాలనుకున్నానని.. అందరూ కోరుకోవడంతో 2024లో పోటీ చేశానన్నారు. ఎన్నికల్లో ఊహించని మెజారిటీ తనకు వచ్చిందని.. మంచిపనులుచేసి పేరు తెచ్చుకుంటానన్నారు. భవిష్యత్‌లో నేను, నా కుటుంబ సభ్యులు పోటీ చేయమని తెలిపారు. నియోజకవర్గంలో అన్యాయం, అక్రమాలు చేస్తే ఎవరినీ ఉపేక్షంచేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృధా చేయబోమన్నారు. అలాగే ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం సానారుద్రవరం, కైకలూరు మండలం గోనిపాడులో పర్యటించారు. ఆయన తహసీల్దార్లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులందరికి రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. క్రీడలు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. సంక్రాంతి పండుగ సందర్భంగా.. 'జూదాలు వద్దు – సాంప్రదాయ క్రీడలే ముద్దు' అనే నినాదంతో కైకలూరు టౌన్ పోలీసులు పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ



వెంకటరమణ లాంఛనంగా ప్రారంభించారు. కైకలూరు మండలం శృంగవరప్పాడు గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించారు. కామినేని శ్రీనివాస్ గతంలో టీడీపీలో పనిచేశారు.. ఆయన టీడీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆ తర్వాత ఆయన టీడీపీకి దూరమయ్యారు.. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీలో చేరి కైకలూరు నియోకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. మరోవైపు, రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ ప్రజలకు ఆయన ఒక పిలుపునిచ్చారు. 'జూదాలు వద్దు ఉ సాంప్రదాయ క్రీడలే ముద్దు' అనే నినాదంతో పండుగ స్ఫూర్తిని కాపాడాలని కోరారు. కోడి పందాలు, పేకాట వంటి వ్యసనా లకు దూరంగా ఉండి, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే క్రీడలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఒక సీనియర్ నాయకుడు తన రాజకీయ ప్రస్థానం ముగింపుపై ఇంత స్పష్టమైన ప్రకటన చేయడం, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది.

పీఆర్పీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిన తర్వాత చిరంజీవితో పాటు ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసా గారు. అయితే 2014 ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి కైకలూరు నుంచి పోటీచేసి గెలిచారు. అనంతరం చంద్రబాబు కేబినెట్‌అబశ్రీశ్రీలో హెల్త్ మినిస్టర్‌గా పనిచేశారు. 2019 ఎన్నికల్లో కామినేని శ్రీనివాస్ పోటీచేయలేదు.. మళ్లీ 2024 ఎన్నికల్లో కైకలూరు నుంచి పోటీచేసి విజయం సాధించారు. తాజాగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన అక్రమ నిర్మాణాల తొలగింపు పోలీసులపై రాళ్ల దాడి

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లోని రామ్‌లీల మైదాన్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కొంతమంది దుండగులు పోలీస్ అధికారులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. దీంతో ఐదుగురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రామ్‌లీల మైదాన్‌లోని తుర్క్‌మన్ గేట్ వద్ద సయ్యద్ ఫైజ్ ఇలాహీ మసీదు, శ్మశాన వాటిక ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. దాదాపు 300 మంది అధికారులు రంగంలోకి దిగారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మంగళవారం రాత్రి తొలగింపు పనులు మొదలయ్యాయి. బుధవారం తెల్లవారుజామున దాదాపు 20 నుంచి 30 మంది దుండగులు అధికారులపై రాళ్ల దాడికి దిగారు. దీంతో పోలీసులు టియర్



గ్యాస్ ప్రయోగించక తప్పలేదు. దుండగుల దాడిలో ఐదుగురు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. మసీదుకు సంబంధించిన ఫంక్షన్ హాల్, డిస్పెన్సరీని అధికారులు కూల్చేశారు. రాళ్ల దాడి సంఘటనపై సీనియర్ పోలీస్ అధికారి నిధిన్ వల్సన్ మాట్లాడుతూ.. రాళ్ల దాడి చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిస్థితి ఇప్పుడు నూటికి నూరు శాతం కంట్రోల్‌లో ఉందన్నారు.దాదాపు 100 వీడియోల ద్వారా నిందితులను గుర్తించే పనిలో ఉన్నామని పోలీస్ అధికారి తెలిపారు. గాయపడ్డ మున్సిపల్ సిబ్బంది, పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పేర్కొన్నారు. కాగా, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి అధికారులు 30 బుల్డోజర్లు, 50 డంప్ ట్రక్‌లను ఉపయోగించారు. రాత్రికి రాత్రే పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలను తొలగించారు. మసీదు విషయంలో మాత్రం దుండగులు రాళ్ల దాడికి పాల్పడి.. అధికారులను గాయపరిచారు. రాళ్ల దాడికి పాల్పడ్డవారిని వీలైనంత త్వరగా గుర్తించి శిక్షస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ సుక్మా జిల్లాలో 26 మంది లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఏడుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. లొంగిపోయిన మావోయిస్టుల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వారు ఉన్నారని అధికారులు వెల్లడించారు. వీరిపై రూ.64 లక్షల రివార్డు ఉన్నట్లుగా సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఇప్పటికైనా మావోయిస్టులు హింసాత్మక మార్గాన్నిజనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు.

# రాజశేఖర్ అంతిమ సంస్కారాలపై అనుమానాలు

**- పూడ్చే సంప్రదాయం ఉన్నా.. మృతదేహాన్ని కాల్చారు**
**- మాజీ మంత్రి శ్రీరాములు**

**బళ్లారి(బెంగళూరు):** బ్యానర్ వివాదంలో నెలకొన్న హింసాత్మకమైన ఘటనలపై ఐదు రోజులుగా నగరంలో ఇరు పార్టీ నాయకులు మీడియా సమావేశంలో ఒకర్లై ఒకరు ఆరోపణ అస్త్రాలు సందిస్తున్నారు. జరిగిన ఘటన పరిణామాలను ఎవరికి వారు... వారికి అనుకూలంగా మల్చుకుంటూ మీడియాల ద్వారా ప్రజల్లో ఉత్కాంఠాన్ని రేపుతుండడంతోపాటు రాజకీయ ద్వేషాలు రగులుకోవడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మాజీ మంత్రులు బి. శ్రీరాములు, గాలి జనార్ధన్ రెడ్డి మీడియా సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులపై మరో ఆరోపణలకు దిగారు.కాల్పుల ఘటనలో మృతి చెందిన రాజశేఖర్ అంత్యసంస్కారాలపై అనుమానాలు ఉన్నాయన్లి మాజీ మంత్రి శ్రీరాములు అన్నారు. సాధారణంగా హిందూ సంప్రదాయల్లో కొంతమంది మాత్రమే మృతదేహాలను కాలుస్తారని, మిగిలిన వారంతా పూడ్చిపెట్టడం సహజమని, అయితే



కాల్పుల్లో మృతిచెందిన రాజశేఖర్ మృతదేహాన్ని పూడ్చిపెట్టకుండా కాల్చడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపించారు. రాజశేఖర్ తండ్రి చనిపోయినపుడు పూడ్చి పెట్టారని, కొడుకు చనిపోతే కాల్చేవిధానం పాటించడం వెనక అనుమానం వ్యక్తం చేయాల్సి వస్తోందన్నారు. సాక్ష్యదారాలు నాశనం చేసే ఉద్దేశంతోనే మృతుడి కుటుంబసభ్యులను బెదిరించి మృతదేహాలను కాల్చినట్లు ఆయన ఆరోపించారు. మృతుడి శరీరంలో ఐదు బుల్లెట్లు వెళ్ళినట్లు.. విషయాలు బయ టకు పొక్కకుండా ఉండేందుకు కాంగ్రెస్ నాయకులు జాగ్రత్త పడినట్లు తెలుస్తోందన్నారు. రెడ్డి సమాజం సాంప్రదాయం ప్రకారం కుటుంబంలో ఎవరైనా చనిపోతే కాల్చరని, పాతిపెట్టడం వారి సాంప్రదాయమన్నారు. ఘటన తీవ్రతరం అయితే మళ్ళీ పోస్టుమార్టం ఎక్కడ చేస్తారనోనని...కాంగ్రెస్ భయపడి మృతదేహాన్ని కాల్చివేశారని... దీనిపై కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

# వేడెక్కిన తమిళ రాజకీయాలు ఎన్డీయే కూటమిలో చేరిన పీఎంకే



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలుదగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీ ఎంకే, బీజేపీ కూటమి తో పట్టాలి మక్క ల్ కట్చి (ఫ్రావీఖ) చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళ నాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్‌తో కలిసి పళనిస్వామి మీడి యాతో మాట్లాడుతూ, పీఎంకే చేరికతో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది 'విక్టరీ అలయెన్స్ అని ప్రకటిం చారు.అన్నాడీఎంకే నాయకత్వంలో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రధమార్ధంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# 2026లో కొత్త శిఖరాలకు భారత్- ఐరోపా బంధం: విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్

**న్యూ ఢిల్లీ :** భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ల్బంబర్గ్‌లో పర్యటిం చారు. అక్కడ నివసిస్తున్న భారతీయ సమాజం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారత్, ఐరోపా దేశాల మధ్య ద్వైపాక్షక సంబంధాలు 2026లో సరికొత్త శిఖరాలకు చేరుకుంటాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంక ర్ విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ల్బంబర్గ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రపంచ రాజకీయాల్లో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో ఐరోపాకు భారత్ మరింత ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, అనిశ్చితి పెరిగిందని జైశంకర్ తెలిపారు. ప్రతి దేశం తమ ప్రయోజనాలను అంచనా వేసుకుంటూ, ప్రమాదాలను తగ్గించుకునే మార్గాలను అన్వేషిస్తోం దన్నారు. ఇదే సమయంలో విశ్వసనీయమైన, దీర్ఘకాలిక భాగస్వా మ్యాలను నిర్మించుకోవాలనే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తున్నాయని చెప్పారు. ఈ పరిణామాలే భారత్‌ఉయూరోపియన్ యూనియన్‌ను మరింత దగ్గర చేస్తున్నాయని పేర్కొన్నారు. 2026లో ఐరోపా దేశాలతో సంబంధాల కోసం భారత్ తన సమయాన్ని, శక్తిని మరింత ఎక్కువగా కేటాయిస్తుందని జైశంకర్ స్పష్టం చేశారు."నేటి దౌత్య సంబంధాల వెనుక ఒక బలమైన కారణం ఉంది. ప్రస్తుతం ప్రపంచం అస్థిరతతో ఉంది. దీనివల్ల ప్రతి దేశం తమ సొంత ప్రయోజనాలను, ప్రమాదాలను పునఃసమీక్షించుకుంటున్నాయి. తమపై ఎటువంటి ప్రమాదాలు లేదా నష్టాలు పడకుండా ఎలా జాగ్రత్త పడాలో ఆలోచిస్తున్నాయి. అదే సమయంలో, దేశాలన్నీ తాము పూర్తిగా నమ్మదగ్గ అత్యంత సన్నిహిత భాగస్వామ్యాల కోసం, దృఢమైన స్నేహ బంధాల



కోసం అన్వేషిస్తున్నాయి. ఈ పరిణామాలే భారత్, ఐరోపా సమాఖ్యలను మరింత దగ్గరయ్యేలా చేస్తున్నాయి" - భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్‌తుది దశకు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ - ఐరోపా సమాఖ్య మధ్య టీఏ) చర్చలు ప్రస్తుతం అత్యంత కీలకమైన, నిర్ణయాత్మక దశకు చేరుకున్నాయని మంత్రి వెల్లడించారు. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చడంలో ఐరోపా సమాఖ్యలో కీలక సభ్యదేశమైన ల్బంబర్గ్ మద్దతు చాలా కీలకమన్నారు. తన పర్యటనలో భాగంగా ల్బంబర్గ్ ప్రధాని, ఉప ప్రధాని, గ్రాండ్ డ్యూక్‌లతో జరిపిన చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగాయని జైశంకర్ తెలిపారు. ప్రధానంగా అంతరిక్ష రంగం, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది భారత్ నిర్వహించనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ల గురించి కూడా మంత్రి ప్రస్తావించారు. సాంకేతికత అనేది సామాన్యుల జీవన ప్రమాణాలను పెంచేలా ఉండాలన్నది ఇరు దేశాల ఉమ్మడి లక్ష్యమని వివరించారు.ల్బంబర్గ్ అభివృద్ధిలో అక్కడి భారతీయ సమాజం పోషిస్తున్న పాత్రను మంత్రి జైశంకర్ ప్రశంసించారు. నేను కలిసిన ప్రతి దేశాధినేత భారతీయ కమ్యూనిటీపై ప్రశంసలు కురిపించారని చెప్పుకొచ్చారు. ఇక్కడి ప్రజలతో భారతీయులు కలిసిపోయిన తీరు, వారు అందిస్తున్న సహకారం అభినందనీయమని జైశంకర్ అన్నారు. త్వరలోనే ల్బంబర్గ్ నుంచి ఒక పెద్ద వ్యాపార ప్రతినిధుల బృందం భారత్‌లో పర్యటించను ందని, ఇది రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరో మెట్టు ఎక్కించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈయూ నిర్ణయాల్లో ల్బంబర్గ్ కీలకంభారత్‌ఉల్బంబర్గ్ ద్వైపాక్షక సంబంధాలపై జైశంకర్ ప్రత్యేకంగా మాట్లాడారు. యూరోపియన్ యూనియన్‌అబశ్రీశ్రీలో ల్బంబర్గ్ కీలకమైన దేశమని అన్నారు. ఈయూ ఏర్పాటు నుంచి ల్బంబర్గ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. యూరోపియన్ యూనియన్ నిర్ణయాల్లో ఈ దేశ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈయూతో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని వేగంగా విస్తరించాలనుకుంటున్న ఈ సమయంలో ల్బంబర్గ్ మద్దతు ఎంతో కీలకమని ఆయన మరోసారి స్పష్టం చేశారు.భారత్‌ఉయూరోపియన్ యూనియన్ మధ్య ఎఫ్‌టీఏ చర్చలు ప్రస్తుతం ప్రస్తుతం తుది దశకు చేరుకున్న వేళ జైశంకర్ ల్బంబర్గ్ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందని ఏర్పడింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్న సంకేతాలను భారత్ ఇచ్చింది.

# హిందువులు కానివారిపై ఆంక్షలు విధించాలి



**డెహ్రాడూన్:** హిందువులు కాని వ్యక్తులపై ఆంక్షలు విధించాలని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నాయకురాలు డిమాండ్ చేశారు. హిందువుల కాని వారు గంగా ఘాట్‌లలో ప్రవిత్ర స్నానమాచరించడంపై నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ( ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో 2027లో అర్ధ కుంభమేళా జరుగనున్నది. ఈ నేపథ్యంలో వీహెచ్‌పీ నాయకురాలు సాధ్వి ప్రాచి మీడియాతో మాట్లాడారు. కుంభమేళా ప్రాంతాన్ని 'అమృత క్షత్రం'గా ప్రకటించాలని, హిందువులు కాని వారి ప్రవేశంపై కఠినమైన ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.కాగా, ఇటీవల కొంత మంది మహిళలు ఢిల్లీ నుంచి హరిద్వార్‌కు వచ్చి దురుద్దేశంతో పవిత్ర స్నానాలు చేశారని సాధ్వి ప్రాచి ఆరోపించారు. హిందువుల పవిత్ర స్థలాల్లో ఇలాంటి 'జిహాదీ కార్యకలాపాలు' కుంభమేళా వంటి మతపరమైన సమ్మేళనాలకు ముప్పు కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు జిహాదీ శక్తులు కుంభ్ ప్రాంతంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి ఒక చట్టాన్ని అమలు చేయాలని సాధ్వి ప్రాచి కోరారు. హిందువులు కాని వారు ఈ ప్రాంతంలో ఆస్తుల కొనుగోళ్లపై ఆంక్షలు విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మక్కా, మదీనా వంటి ప్రదేశాలలో ముస్లిమేతరులపై ఉన్న ఆంక్షలతో సమాంతరంగా హరిద్వార్‌లో కూడా అలాంటి నిబంధనలు వర్తింపజేయాలని ఆమె అన్నారు.

# మహారాష్ట్రలో వింత రాజకీయం బీజేపీ, కాంగ్రెస్ పొత్తు

**మహారాష్ట్ర:** మున్సిపల్ ఎన్నికల్లో అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. ఉప్పు నిప్పులా ఉండే బీజేపీ- కాంగ్రెస్ కలిసిపోయాయి. అంబర్‌నాథ్ ప్రాంతానికి మేయర్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఈ రెండు పార్టీలు జట్టుకట్టాయి. ఉపముఖ్యమంత్రి ఏక్?నాథ్ శిందే నేతృత్వంలోని శివసేనకు అధికారం దక్కకుండా ఉండేందుకు ఈ అరుదైన కూటమి ఏర్పాటయ్యింది. దీంతో పాటు అకోట్ మున్సిపల్ స్థానం కోసం మజ్లిస్?తోనూ పొత్తు పెట్టుకుంది బీజేపీ. అయితే, బీజేపీ- కాంగ్రెస్ పొత్తుపై మహారష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన నేతలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బీజేపీ ఎప్పుడూ కాంగ్రెస్, ఏఐఎంఐఎంతో పొత్తు పెట్టుకోదు. ఇలాంటి కూటములు ఆమోదనీయం కాదు. పార్టీ కూడా దీనిని సహించదు. ఒకవేళ ఏవరైనా స్థానిక బీజేపీ నేతలు అధిష్ఠానం ఆమోదం లేకుండా ఈ పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు ప్రయత్నిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. స్థానిక నాయకులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం పార్టీ నిబంధనలను ఉల్లంఘించమే అవుతుంది. వీరిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం.ఎదేవేంద్ర ఫడణవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిబీజేపీ- కాంగ్రెస్ కూటమిలోని 32 మంది కౌన్సిలర్ల మద్దతుతో బీజేపీకి చెందిన తేజశ్రీ కరంజులే ఇక్కడ మేయర్ పదవిని చేజిక్కించుకున్నారు. వీరిలో 16 మంది బీజేపీ, 12 మంది కాంగ్రెస్, నలుగురు ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం)కి చెందిన వారు ఉన్నారు. అయితే, మేయర్ పదవి కోసం కాంగ్రెస్‌తో బీజేపీ చేతులు కలపడంపై శిందే వర్గానికి చెందిన శివసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎప్పుడూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడే బీజేపీ, ఇప్పుడు పొత్తు పెట్టుకోవడాన్ని శివసేన ఎమ్మెల్యే బాలాజీ కినికార్ ప్రశ్నించారు. ఇది తమకు వెన్నుపోటు పొడవడమేనని విమర్శించారు. అయితే, ఈ విమర్శలను బీజేపీ ఉపాధ్యక్షుడు గులాబ్రావ్ కరంజుల్ పాటిల్ కొట్టిపారేశారు. అంబర్‌నాథ్‌లో శివసేనతో పొత్తుకు తమ పార్టీ ఎన్నో ప్రయత్నాలు చేసినా, దానినుంచి సానుకూలమైన స్పందన రాలేదన్నారు. ఈ సందర్భంగా శిందే పార్టీపై అవినీతి ఆరోపణలు చేశారు.కాంగ్రెస్, మజ్లిస్‌తో ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్న క్రమంలో బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు శివసేన ఉద్ధవ్ వర్గం నేత, ఎంపీ సంజయ్ రౌత్. బీజేపీని డబుల్? స్టాండర్డ్స్? పార్టీగా అభివర్ణించారు. కాంగ్రెస్ రహిత భారత్ కావాలని నినాదాలు ఇస్తున్న బీజేపీ తిరిగి వారితోనే ఎన్నికల కోసం పొత్తు పెట్టుకుందని ఆరోపించారు. వీర్ సావర్కర్ సిద్ధాంతంపై నమ్మకం లేని అజిత్ పవార్ పార్టీ ఎన్సీపీతోనూ బీజేపీ పొత్తు పెట్టుకుందని విమర్శించారు."బీజేపీ ఒక డబుల్ స్టాండర్డ్స్ పార్టీ. వారు మజ్లిస్‌తో పాటు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంది. కాంగ్రెస్ రహిత భారత్ కావాలని ప్రధాని మోదీ నినాదాలు ఇస్తున్నారు. కానీ అదే బీజేపీ నేతలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. ఇలాంటి ద్వంద్వ విధానాలు ఉన్న పార్టీని నమ్మకండి. వీర్ సావర్కర్ సిద్ధాంతాన్ని నమ్మని అజిత్ పవార్? నేతృత్వంలోని ఎన్?సీపీతోను పొత్తు పెట్టుకున్నారు. ఒకవేళ మీకు సావర్కర్ అంటే ఇష్టం ఉంటే ఎన్సీపీని కూటమి నుంచి బయటకు పంపండి."ఽసంజయ్ రౌత్, శివసేన ఉద్ధవ్ వర్గం నేతకాగా, అంతకుముందు పింప్రి- చించ్వడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో విడిపోయిన పవార్ కుటుంబం మళ్లీ ఒక్కటైంది. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ), తన బంధువు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ)తో కలిసి ఎన్నికల్లో పోటీ చేయనుంది. ఈ మేరకు అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది.29 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు కాగా, ముంబయి (బీఎంసీ)తో సహా 29 మున్సిపల్ కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి. ఓబీసీ రిజర్వేషన్ల వివాదం కారణంగా, సుమారు నాలుగేళ్లుగా ఈ ఎన్నికలు పెండింగ్?లో ఉన్నాయి. అయితే, ఇటీవలె సుప్రీంకోర్టు ఈ స్థానిక సంస్థల ఎన్నికలను 2026 డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించింది. అటు రిజర్వేషన్లు కూడా 50 శాతానికి మించకూడదని స్పష్టం చేయడంతో ఎన్నికలను నిర్వహిస్తున్నారు.

# బంగ్లాదేశ్ లో మరో హిందువు మృతి దాడి భయంతో పారిపోతూ



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ లో మరో హిందువు మరణించాడు. స్థానికులు దాడికి ప్రయత్నిస్తుండగా పారిపోతూ ఒక కాలువలో దూకి, ప్రాణాలు కోల్పోయాడు. నౌగావో జిల్లాలోని, మొహదేవ పూర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతుడిని 25 ఏళ్ల మిథున్ సర్కార్ గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిథున్ సర్కార్ ను చోరీ చేశాడనే నెపంతో స్థానికులు గుంపుగా వెంటాడి పట్టుకునేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో మిథున్ పారిపోతూ పక్కనే ఉన్న కాలువలో దూకి రక్షించుకోవాలనుకున్నాడు. కానీ, కాలువలో దూకి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడి మృతదేహాన్ని ఫైర్ సిబ్బంది సహాయంతో బయటకు తీసి, పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు.సహా మైనారిటీలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. 2024 నుంచి ఈ దాడులు జరుగుతుండగా.. గత నెల నుంచి తీవ్రస్థాయికి చేరాయి. అందులోనూ గత నెలలో అక్కడి విద్యార్థి నేత షరీఫ్ ఒస్మాన్ హదీ హత్య తర్వాత హిందువులపై దాడులు పెరిగిపోయాయి.దీపు చంద్రదాస్, ఖోకోన్ చంద్ర దాస్, మణి చక్రవర్తి వంటి పలువురు హిందువులపై అక్కడి మూకలు దాడిచేసి హత్య చేసిన సంగతి తెలిసిందే. 2022 లెక్కల ప్రకారం బంగ్లాదేశ్ లో 13.1 మిలియన్ల హిందువులున్నారు. అంటే అక్కడి జనాభాలో 7.9 శాతం.

# ఈ సీజన్‌లో రోజూ ఒక నారింజ పండును తినడం మరిచిపోకండి..!

నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. వీటి వాసన చూస్తే చాలు చాలా ప్రశాంతమైన ఫీలింగ్ కలుగుతుంది. తాజాదనపు అనుభూతిని ఇస్తాయి. నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. వీటి వాసన చూస్తే చాలు చాలా ప్రశాంతమైన ఫీలింగ్ కలుగుతుంది. తాజాదనపు అనుభూతిని ఇస్తాయి. నారింజ పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ఈ సీజన్‌లో కచ్చితంగా రోజుకు ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేసవి కాలంలో సహజంగానే మన శరీరంలోని ద్రవాలు త్వరగా ఆవిరైపోతుంటాయి. మూత్రం కన్నా చెమట ఎక్కువగా వస్తుంది. అయితే ఈ సమస్యను తగ్గించేందుకు, మూత్రం ఎక్కువగా వచ్చేలా చేసేందుకు నారింజ పండ్లు దోహదం చేస్తాయి. దీంతో శరీరంలోని ద్రవాలు పోకుండా ఉంటాయి. అలాగే వ్యర్థాలు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లి పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.

**రోగ నిరోధక శక్తికి..**

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధుల బారిన పడుతున్నవారు నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే ఎంతో ఫలితం ఉంటుంది.



నారింజ పండ్లలో ఉండే విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. దీంతో చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా ఉండి ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. సినీ తారలు చాలా మంది నారింజ పండ్లను రోజూ తింటారు. అందుకనే వారు వృద్ధాప్య వచ్చినా కూడా యవ్వనంగానే కనిపిస్తారు. కాబట్టి మీరు కూడా ఎల్లప్పుడూ యవ్వ నంగా కనిపించాలంటే నారింజ పండ్లను తింటుండాలి.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

ఈ పండ్లలో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా అజీర్తి సమస్య తగ్గుతుంది. భోజనం చేశాక కొందరికి సరిగ్గా జీర్ణం కాదు. అలాంటి వారు నారింజ పండ్లను తింటుండాలి. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా ఈ పండ్లను తింటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. మలబద్దకానికి కూడా నారింజ పండ్లు చక్కని ఔషధంలా పనిచేస్తాయి. మలబద్దకం ఉన్నవారు నారింజ పండును రోజుకు ఒకటి తింటుంటే ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేస్తుంది. గాయాలు లేదా పుండ్లు అయిన వారు రోజుకు ఒక నారింజ పండును తింటుంటే త్వరగా వాటిని మానేలా చేయవచ్చు

**అధిక బరువు తగ్గేందుకు..**


అధిక బరువును తగ్గించేందుకు కూడా నారింజ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. అలాగే ఫైబర్ అధికంగా లభిస్తుంది కనుక ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గవచ్చు. నారింజ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కణజాలాన్ని రక్షిస్తాయి. వ్యాధుల బారిన పడకుండా చూస్తాయి. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఎందుకంటే నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఈ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కనుక షుగర్ ఉన్నవారు ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు. ఇలా నారింజ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీరు సరిగ్గా నిద్రించడం లేదని అర్థం..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రోజూ వ్యాయామం కూడా చేయాలి. అలాగే వేళకు భోజనం చేయాలి. సమయానికి నిద్రించాలి. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతో పాటు రోజూ వ్యాయామం కూడా చేయాలి. అలాగే వేళకు భోజనం చేయాలి. సమయా నికి నిద్రించాలి. రోజుకు తగినన్ని గంటల పాటు నిద్రపోవాలి. అప్పుడే మనం అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాం. కానీ ప్రస్తుతం నడుస్తున్న ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా చాలా మంది నిత్యం అనేక సంద ర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటూ సరిగ్గా నిద్ర పోవడం లేదు. దీంతో అనేక జీవనశైలి వ్యాధులు వస్తున్నాయి. అధికంగా బరువు పెరుగుతు న్నారు. టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బుల బారిన పడుతున్నారు. వీటిన్నింటికీ ప్రధాన కారణం నిద్రలేకపోవడమే అని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా చెబుతున్నారు. ఈ క్రమంలోనే మనం సరిగ్గా నిద్రించకపోతే మన శరీరం పలు లక్షణాలను తెలియజేస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా నిద్రసరిగ్గా పోవడం లేదని అర్థం చేసుకోవచ్చు.

**తీవ్రమైన అలసట..**

ముందు రోజు రాత్రి సరిగ్గా నిద్రలేకపోతే ఉదయం నిద్ర లేచిన వెంటనే అలసటగా ఉంటుంది. చిన్న పని చేసినా అలసిపోయినట్లు నీరసంగా మారిపోతారు. నిద్ర సరిగ్గా లేదని చెప్పేందుకు ఇది ప్రధాన లక్షణం. అలాగే సరిగ్గా నిద్రించకపోతే మెదడు మొద్దుబారిపోయినట్లు అవుతుంది. దీంతో జ్ఞాపకశక్తి తగ్గుతుంది. ఏ పని మీద ఏకాగ్రత ఉండదు. బద్దకంగా అనిపిస్తుంది. ఏ పని కూడా చేయాల నిపించదు. సరిగ్గా నిద్రించకపోతే హార్మోన్లపై ప్రభావం పడుతుంది. ఇవి డిప్రెషన్‌ను కలిగిస్తాయి. సరిగ్గా నిద్రలేకపోతే ఆ రోజంతా విచారంగా, మూడీగా ఉంటారు. ఏదో కోల్పోయినట్లు దిగులుగా ముఖం పెడతారు. విచారంతో ఇబ్బ ందిపడతారు.



**ఆహారాన్ని అతిగా తినడం..**

నిద్ర సరిగ్గా లేని వారు ఆహారం అధికంగా తింటారని వైద్యులు చెబుతున్నారు. మీరు కూడా ఆహారాన్ని అతిగా తింటున్నారేమో చెక్ చేసుకోండి. ఇందుకు నిద్రలేమిని ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఇలా జరిగితే అధిక ంగా బరువు పెరుగుతారు. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. దీంతో ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. సరిగ్గా నిద్రలేకపోతే దాని ప్రభావం మన శరీర రోగ నిరోధక వ్యవస్థపై కూడా పడుతుంది. రోగ నిరోధక శక్తితగ్గుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా మారుతుంది. దీర్ఘకాలంగా ఇది జరిగితే తరచూ దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. అవి అసలు ఒక పట్టానతగ్గవు. ఈలక్షణాలన్నీనిద్రలేమినిసూచిస్తాయి.

**కళ్లపై ప్రభావం..**

సరిగ్గా నిద్రించకపోతే వాహనాలను డ్రైవింగ్ చేయడంలో ఇబ్బంది పడుతుంటారు. రోడ్డు మీద ధ్యాస ఉండదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. సరిగ్గా నిద్రించని ప్రభావం కళ్లపై కూడా పడుతుంది. అలాంటి వారికి కళ్లు మసకగా కనిపిస్తుంటాయి. సరిగ్గా నిద్రిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. సరిగ్గా నిద్రలేని వారు ఆహారం అధికంగా తీసుకుని బరువు కూడా పెరుగుతారు. ఇది షుగర్ వ్యాధికి కూడా కారణం అవుతుంది. కనుక మనం రోజూ తగినన్ని గంటల పాటు కచ్చితంగా నిద్రించాలి. రాత్రి 10 గంటల వరకు నిద్రించి ఉదయోం 5 లేదా 6 గంటలకు నిద్ర లేవాలి. తరువాత వ్యాయామం చేయాలి. అనంతరం మీకు కావల్సిన పనులను చేసుకోవచ్చు. ఇలాంటి దినచర్యను పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఫిట్ నెస్ నిపుణులు సూచిస్తున్నారు.

# శనివారం రోజున పొరపాటున ఈ 7 పనులు చేస్తే.. జీవితంలో కష్టాలకు వెల్కం చెప్పినట్లే..



జ్యోతిషశాస్త్రంలో శనీశ్వరుడు కర్మ ప్రదాత. న్యాయాధిపతిగా పేర్కొంది. జ్యోతిషశాస్త్రంలో శనిశ్వరుడిని అత్యంత క్రూరమైన గ్రహంగా పరిగణిస్తారు. శని దేవుడు మంచి చెడుల ఆధారంగా ఫలితాలను ఇస్తాడు. అయితే అదే సమయంలో కొన్ని పనులు చేస్తే చాలా కోపంగా ఉంటాడు. అటువంటి పరిస్థితిలో శనీశ్వరుడు ఆగ్రహాన్ని ఎదుర్కోకూడదను కుంటే.. కొన్ని ముఖ్యమైన విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇలా చేయడం వల్ల జీవితంలో వచ్చే కొన్ని సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. హిందూ మతంలో వారంలో ఒకొక్క రోజు ఒకొక్క దేవుడికి అంకితం చేశారు. శనివారం సూర్య భగవానుడి కుమారుడు శనీ శ్వరుడు రోజుగా పరిగణించబడుతుంది. శనీశ్వ రుడు కర్మలను అనుసరించి శిక్షలను ఇచ్చే న్యాయ దేవుడు అని చెబుతారు. శని దేవుడు కర్మ ఆధారిత గ్రహం. అయితే శనీశ్వరుడు అనుగ్రహం కొన్ని పనులు చేయడం వలన కలిగితే.. అంటే కష్టపడి పనిచేసి వ్యక్తుల పట్ల, పేదలకు సహాయం చేవారి పట్ల శనీశ్వరుడు అనుగ్రహం చూపిస్తాడు. అదే సమయంలో ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసా రంగా ప్రవర్తిస్తే.. శని దేవుడు కూడా అతన్ని శిక్షిస్తాడు. ముఖ్యంగా శనివారం రోజున కొన్ని పనులు చేస్తే శనీశ్వరుడికి కోపం వస్తుంది.. అటువంటి వ్యక్తుల జీవితంలో కష్టాలను కల్పిస్తాడు. ఈ రోజు శనివారం రోజున పొరపాటున కూడా చేయకూడని పనులు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**గడ్డం, జుట్టు, గోర్లు కత్తిరించవద్దు**

హిందూ మత గ్రంథాలలో శనివారం గడ్డం, జుట్టు, గోర్లు కత్తిరించడం నిషేధించబడింది. శనివారం గడ్డం, జుట్టు, గోళ్లు కత్తిరించుకుంటే శని దేవుడు కోపగించుకుంటాడని నమ్మకం. శనివారం ఈ పని ఎవరు చేసినా, శనీశ్వరుడు వారిని ఇబ్బంది పెడతాడు.

**కూతురిని అత్తమామల ఇంటికి పంపకండి.**

శనివారం నాడు తల్లిదండ్రులు తమ కూతురిని అత్తారింటికి పంపకూడదని నమ్ముతారు. శనివారం రోజున కూతురును అత్తమామల ఇంటికి పంపితే..ఆమె వైవాహిక జీవితం బాగా ఉండదని..భార్యాభర్తలు మధ్య వివాదాలు ఏర్పడి విడిపోవడానికి దారితీస్తుందని అంటారు.

# మీ శరీరం ఈ లక్షణాలను తెలియజేస్తుందా..? అయితే పొటాషియం లోపం ఉన్నట్లే..!

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. కనుకనే రోజూ అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు చెబుతుంటారు. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. కనుకనే రోజూ అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు చెబుతుంటారు. మన శరీరానికి కావల్సిన అన్ని పోషకాలు సక్రమంగా లభిస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. పోషకాల లోపం వస్తే మన శరీరం పలు లక్షణాలను తెలియజేస్తుంది. ఇక మన శరీరానికి అవసరం అయిన ముఖ్యమైన పోషకాల్లో ఒకటైన పొటాషియం లోపిస్తే కూడా శరీరం పలు సంకేతాలను సూచిస్తుంది. దాన్ని బట్టి పొటాషియం లోపం వచ్చిందని అర్థం చేసుకోవచ్చు.

**ద్రవాలు సమతుల్యంలో..**

పొటాషియం మన శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. శరీరంలో రక్త సరఫరా ను మెరుగు పరుస్తుంది. ఇది లోపిస్తే ఆయా పనులకు ఆటంకం ఏర్పడుతుంది. పొటాషియం స్థాయిలు శరరీంలో తక్కువగా ఉంటే కండరాల్లో అసౌకర్యం ఏర్పడుతుంది. కండరాలు దృఢంగా, గట్టిగా మారుతాయి. ఆ ప్రాంతం మీద చేతితో టచ్ చేస్తే స్పర్శ లేనట్లు అనిపిస్తుంది. శరీరంలో పొటాషియం స్థాయిలు తగ్గితే తీవ్రమైన అలసట, నీరసం కనిపిస్తాయి. చిన్న పని చేసినా విపరీతమైన అలసట వస్తుంది. బలహీనంగా ఉన్నట్లు అనిపిస్తుంది. పొటాషియం లోపం ఉంటే కండరాలు బలహీనంగా మారుతాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోతుంటాయి. దీంతో నొప్పి విపరీతంగా ఉంటుంది.

**రక్త సరఫరాకు..**

పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను నియంత్రిస్తుంది. పొటాషియం తగినంతగా లేకపోతే రక్త సరఫరాపై నియంత్రణ ఉండదు. దీంతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాలి. అలాగే పొటాషియం తక్కువగా ఉంటే కొందరికి మలబద్దకం సమస్య కూడా వస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరగదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం ఏర్పడుతాయి. మలబద్దకంతో ఇబ్బందులు పడుతుంటారు. పొటాషియం లోపం వల్ల శరీరంలో కొన్ని భాగాలపై టచ్ చేస్తే కొందరికి స్పర్శ లేనట్లు అనిపిస్తుంది.

**షుగర్ లాంటి లక్షణాలు..**

షుగర్ బారిన పడిన వారికి తరచూ దాహంగా అనిపించడం, తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం వంటి సమస్యలు వస్తాయన్న సంగతి తెలిసిందే. అయితే పొటాషియం లోపం ఉన్నా కూడా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి. కనుక దీన్ని షుగర్ కావచ్చని కొందరు అనుమానిస్తారు. అయితే షుగర్ టెస్ట్ చేయిస్తే అసలు విషయం తెలిసిపోతుంది. ఒక వేళ షుగర్ లేకున్నా ఈ లక్షణాలు కనిపిస్తుంటే దాన్ని పొటాషియం లోపంగా అనుమానించాలి. డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. పొటాషియం లోపం వల్ల శ్వాసకకోశ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. దీంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఊపిరితిత్తులు ఇబ్బందులకు గురవుతాయి. అందుకనే శ్వాసకు సమస్యగా ఉంటుంది. ఇక పొటాషియం మనకు పలు ఆహారాల్లో లభిస్తుంది. అరటి పండ్లు, నారింజ, పాలకూర, చిలగడదుంపలు, అవకాడో, బీన్స్, పెరుగు, చేపలు, ఆలుగడ్డలు, టమాటాలు వంటి ఆహారాల ను తింటుంటే పొటాషియం లోపం నుంచి బయటపడవచ్చు.




# అంజీర్ పాలను రోజూ తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో ఏ సీజన్‌లో అయినా సరే లభిస్తుంటాయి. అంజీర్ పండ్లను వాటి రూపం కారణంగా చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఈ పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో ఏ సీజన్‌లో అయినా సరే లభిస్తుంటాయి. అంజీర్ పండ్లను వాటి రూపం కారణంగా చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఈ పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను నేరుగా తినలేరు. కనుక వీటిని నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది. అయితే ఇలా కూడా వద్దనుకునే వారు వీటిని పేస్ట్‌లా చేసి పాలలో వేసి మరిగించి తాగవచ్చు. ఇలా అంజీర్ కలిపిన పాలను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఈ పాలు మనకు శక్తినిచ్చే సహజసిద్ధమైన డ్రింక్‌లా పనిచేస్తాయి. అంజీర్ పాలను తాగడం వల్ల అనేక రకాల వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చు. అంజీర్ పాలలో అనేక పోషకాలు సైతం ఉంటాయి.

**ఎముకలు, దంతాల ఆరోగ్యానికి..**

అంజీర్ పాలలో క్యాల్షియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. అంజీర్ పాలను తాగడం వల్ల ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. రోజూ ఈ పాలను సేవిస్తుంటే ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియో పోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అంజీర్ పాలలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఈ పాలలో లభిస్తాయి. పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు ఈ పాలను తాగితే ప్రయోజనం ఉంటుంది. దీంతో పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.




**జీర్ణ వ్యవస్థకు..**

అంజీర్ పాలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో అజీర్తి ఉండదు. మలబద్దకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పాలను తాగడం వల్ల రోజూ సుఖ విరేచనం అవుతుంది. టాయిలెట్‌లో గంటల తరబడి గడపాల్సిన అవసరం ఉండదు. పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. జీర్ణ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. అంజీర్ పాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరా మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ ఉన్నవారు అంజీర్ పాలను తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

అంజీర్ పాలలో చక్కెర కలపకుండా తాగవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. పైగా ఈ పాల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అంటే ఈ పాలను తాగితే షుగర్ లెవల్స్ పెరగవు సరికదా ఈ పాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. కనుక డయాబెటిస్ ఉన్న వారికి ఈ పాలు ఎంతో మేలు చేస్తాయి. షుగర్ ఉన్నవారు అంజీర్ పాలను తాగుతుంటే ఎంతో మేలు పొందవచ్చు. అధిక బరువు ఉన్నవారికి కూడా అంజీర్ పాలు మేలు చేస్తా యి. బరువు తగ్గేందుకు ఈ పాలు ఉపయో గపడతాయి. కొవ్వు తీసిన పాలలో అంజీర్‌ను వేసి మరిగించి తాగితే మంచిది. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఇలా అంజీర్‌ను పాలలో వేసి మరిగించి తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# ఖర్జూరాలు, నెయ్యిని కలిపి తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..? ఆశ్చర్యపోతారు..!



ఖర్జూర పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటి తియ్యని రుచి కారణంగా చిన్నారులు కూడా ఈ పండ్లను ఇష్టపడుతుంటారు. ఖర్జూర పండ్లను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఖర్జూర పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటి తియ్యని రుచి కారణంగా చిన్నారులు కూడా ఈ పండ్లను ఇష్టపడుతుంటారు. ఖర్జూర పండ్లను చాలా మంది స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ పండ్లతో పలు రకాల డ్రింక్స్‌ను కూడా తయారు చేసి తాగుతుంటారు. అయితే ఖర్జూరాలను రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ పండ్లను రోజూ 3 చొప్పున తీసుకుని నెయ్యిలో ఒక రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. ఖర్జూరాలను ఈ విధంగా తీసుకోవడం వల్ల పలు వ్యాధులు నయమవడమే కాదు, పోషణ కూడా లభిస్తుందని చెబుతున్నారు.

**హార్మోన్ సమస్యలకు..**

ఖర్జూరాల్లో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటా యి. అలాగే నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వు లు ఉంటాయి. అందువల్ల ఈ రెండింటిని కలిపి తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తు ంది. దీంతో యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పని చేస్తారు. ఎక్కువ సేపు ఉన్నా అలసట రాదు. ఎంత పని చేసినా అలసిపోకుండా ఉంటారు. నీరసం, నిస్సత్తువ దరి చేరవు. ఉదయం నిద్ర లేవగానే నీరసంగా ఉంటుందని భావించే వారు ఈ మిశ్రమాన్ని తీసుకుంటే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచే సుకోవచ్చు. ఖర్జూర పండ్లలో ఉండే సహజసి ద్ధమైన చక్కెరలు హార్మోన్లను నియంత్రి స్తాయి. అందువ ల్ల హార్మోన్ సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నెయ్యి లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు హార్మోన్లు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో హార్మోన్ల సమస్యలు ఉన్నవారు ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. రోగాల నుంచి విముక్తి లభిస్తుంది.

**రక్తహీనత తగ్గుతుంది..**


ఖర్జూరాల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. నెయ్యితో కలిపి ఖర్జూరాలను తింటే శరీరం ఐరన్‌ను అధికంగా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఖర్జూరాలు, నెయ్యి మిశ్రమం మన చర్మానికి అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు కనబడవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. ఖర్జూరాల్లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. వీటిని నెయ్యితో కలిపి తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

ఖర్జూరాలలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ శరీరానికి పోషకాలు అందేలా చూస్తుంది. నెయ్యితో కలిపి వీటిని తినడం వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. నెయ్యి సహజ సిద్ధమైన లాక్సేటివ్ గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్దకం నుంచి బయట పడవచ్చు. నెయ్యి, ఖర్జూరాల మిశ్రమం గుండెకు ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరాల్లో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. నెయ్యితో కలిపి ఖర్జూరాలను తింటే బీపీ నియంత్రణలోకి వచ్చి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా ఈ రెండింటి మిశ్రమంతో ఎన్నో లాభాలు కలుగుతాయివీ

# ఇంద్రాది దేవతల దుస్థితిని చూసిన ఇతర దేవతలు ఏం చేశారంటే.

పారిజాత పువ్వులను కోస్తూ ఇంద్రాది దేవతలంతా శ్రీహరి నిర్మాల్యాన్ని తొక్కి కుంటివారుగా మారిన కథ గురించి తెలుసుకున్నాం కదా. వారంతా తమ వాహనాలు సైతం కదలకపోవడంతో స్వర్గానికి పోలేక అక్కడే ఉండిపోయారు. ఇంతలో సత్రజిత్తు పుష్పవాటికకు వచ్చాడు. అక్కడ కుంటివారై కదల్లేని స్థితిలో ఉన్న ఇంద్రాది దేవతలను చూసి ఆశ్చర్యపోయాడు. మీరు కేవలం పారిజాత పూల కోసం వచ్చి ఇటువంటి దురవస్థకు లోనవడం ఆశ్చర్యంగా ఉందనడంతో దేవతలంతా సిగ్గుతో తలవంచుకున్నారు. ఇక తాను చేసేదేమి లేక సత్రజిత్తు తన కుటీరానికి వెళ్లిపోయాడు. కానీ దేవతలు మాత్రం ఆకలికి అలమటిస్తూ కుంటివాళ్లుగా మరి నరకయాతన పడసాగారు. ఇలాగే ఒక్కరోజు కాదు.. 10 రోజులు గడిచింది. ఆహారం లేక దేవతలు క్రుంగి కృశించి మూర్ఛపోయారు. అప్పుడు దేవతలకు కలిగిన ఈ దురవస్థను చింతించిన సత్యజిత్తు పారిజాత వృక్షం దగ్గరకు వెళ్లాడు. దాని కింద ఉన్న విష్ణు నిర్మాల్యాన్ని శుభ్రంగా తుడిచాడు. అనంతరం దేవతల దురావస్థను తొలగించడం కోసం తన భార్యతో కలిసి ఉపవాసం చేసాడు. స్వర్గంలో మిగిలిన దేవతలంతా ఇద్రాది దేవతలను వెదుకుతూ భూలోకానికి వచ్చారు. సత్యజిత్తు పుష్పవాటికకు వచ్చి ఇంద్రాది దేవతల దువస్థను చూసి ఆగ్రహంతో పారిజాత వృక్షాన్ని పెకలించారు. కానీ ఎంత బలం ఉపయోగించి నా పారిజాత వృక్షాన్ని మాత్రం కదపలేక పోయారు. ఆ తరువాత ఏం జరిగిందో తదుపరి కథనంలో తెలుసుకుందాం.



# ఆరు నెలలకు మించి బతకను అన్నారు



టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్.. తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాడు. ప్రాణాంతక క్యాన్సర్‌ను జయించాడు. క్యాన్సర్‌తో బాధ పడుతూనే. టీమిండియా 2011ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. యువీ సాధించిన ఘనతలు ఎన్నో ఉన్నప్పటికీ.. అతడు పడ్డ కష్టాలు కూడా అంతే ఉన్నాయి. తాజాగా అతడు(బజతీ్ఖయ ాఆఅస్త్రష్ట్ర) క్యాన్సర్ బారిన పడిన రోజుల్లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకున్నాడు.'మూడు నుంచి ఆరు నెలలకు మించి బతకను అని డాక్టర్లు చెప్పారు. క్యాన్సర్ ట్యూమర్ నా ఊపిరితిత్తి, హృదయం మధ్యలో ఉందన్నారు. అది నరంపై ఒత్తిడి తెస్తోందన్నాడు. ఒకవేళ నేను కీమో థెరీకి వెళ్లకుంటే గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు నన్ను హెచ్చరించారు. టెస్టు క్రికెట్ ఆడటం కోసం ఆస్ట్రేలియాలో పర్యటించాల్సిన సమయంలోనే క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లాల్సి వచ్చింది. నేను దాదాపు ఏడేళ్లు వేచి చూశాను. సుమారు 40 టెస్టులకు బెంచ్‌కే పరిమితం అయిన తర్వాత నాకు అవకాశం వచ్చింది. టెస్టుల్లో నా స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలనుకున్నా. కానీ నేను క్యా?న్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లాల్సి వచ్చింది. అంతకు మించి నా ముందు మరో దారి లేకపోయింది' అని యువీ వివరించాడు.పునర్జన్మలా అనిపించింది.'2011-2012లో అమెరికాలో కీమో థెరపీ చేయించుకున్నా. అప్పుడు డాక్టర్ల మాటలు నాలో ఎంతో ధైర్యాన్ని నింపాయి. నేను క్యాన్సర్‌ను జయించి.. ఆరోగ్యంగా నడుచుకుంటూ ఆసుపత్రి నుంచి వెళ్లిపోతానని డా.ఐన్‌హార్న్ చెప్పారు. ఆ మాటలు నాకు బలాన్నిచ్చాయి. నేను క్యాన్సర్ నుంచి కోలుకున్నాక.. ఇకపై క్రికెట్ ఆడొచ్చని వారు చెప్పాక.. అది నాకు పునర్జన్మలా అనిపించింది' అని యువీ వివరించాడు.క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత యువరాజ్ సింగ్ టీమిండియా తరఫున పలు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. 2013లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో అతడు కేవలం 35 బంతుల్లోనే 77లి పరుగులు సాధించాడు. అలాగే వన్డేల్లో తన వ్యక్తిగత అత్యధిక స్కోర్ 150 పరుగులను ఇంగ్లాండ్‌పై కటక్ వేదికగా 2017లో జరిగిన మ్యాచ్‌లో సాధించాడు. తర్వాత అదే సంవత్సరం వెస్టిండీస్ టూర్‌లో అతడు చివరిసారిగా మైదానంలో కనిపించాడు. అనంతరం 2019లో యువరాజ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

# గంభీర్‌పై తొందరపాటు నిర్ణయం వద్దు



టీమిండియాలో స్ప్లిట్ కోచింగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వైట్ బాల్, రెడ్ బాల్ ఫార్మాట్లకు వేర్వేరు కోచ్‌లు అవసరమనే చర్చ జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, సహనం చూపాలని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐకి స్పష్టమైన హెచ్చరిక చేశాడు.2024లో న్యూజిలాండ్‌తో, 2025లో దక్షిణాఫ్రికాతో జరిగిన హోమ్ టెస్టు సిరీస్‌లలో భారత్ పరాజయం పాలవ్వడంతో గంభీర్‌పై విమర్శలు పెరిగాయి. ముఖ్యంగా రెడ్ బాల్ క్రికెట్‌లో ఫలితాలు రాకపోవడంతో స్ప్లిట్ కోచింగ్ అవసరం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే, గంభీర్‌కు వైట్ బాల్ క్రికెట్‌లో మంచి ట్రాక్ రికార్డ్ ఉందని, కొత్తగా బాధ్యతలు తీసుకున్న కోచ్‌కు కొంత సమయం ఇవ్వాల్సిందేనని హర్భజన్ స్పష్టం చేశాడు."భారత జట్టు కోచ్‌గా ఉండటం అంత ఈజీ కాదు. ఏడాది పొడవునా జట్టుతో ట్రావెల్ చేయాలి, సెలెక్షన్లపై దృష్టి పెట్టాలి, ప్రతి మ్యాచ్ ఫలితానికి బాధ్యత వహించాలి. కోచ్ ఎప్పుడూ గేమ్‌లో పూర్తిగా ఇన్వాల్వ్ అయి ఉండాలి" అని హర్భజన్ అన్నాడు.భారత క్రికెట్ ఫ్యాన్స్ మెంటాలిటీపై కూడా హర్భజన్ పరోక్షంగా విమర్శలు చేశాడు. "మన దేశంలో టీమ్ బాగా ఆడితే ఎవరూ మాట్లాడరు. అదే ఓడితే మాత్రం వెంటనే కోచ్‌ను టార్గెట్ చేస్తారు. విమర్శలు తప్పు కాదు, కానీ విజయాలప్పుడు ప్రశంసలు కూడా ఇవ్వాలి" అని వ్యాఖ్యానించాడు.స్ప్లిట్ కోచింగ్ విధానం ప్రస్తుతం అవసరం లేదని హర్భజన్ అభిప్రాయపడ్డాడు. వేర్వేరు కోచ్‌లు ఉంటే కమ్యూనికేషన్ గ్యాప్, గందరగోళం వచ్చే అవకాశం ఉందని హెచ్చరించాడు. "ఇప్పుడే కోచింగ్‌ను విడగొట్టాల్సిన అవసరం లేదు. ఓపిక పట్టాలి. భవిష్యత్తులో అవసరం అనిపిస్తే అప్పుడు చేయొచ్చు. కానీ ఇప్పుడే కాదు" అని స్పష్టం చేశాడు. గంభీర్‌కు పెద్ద పరీక్ష భారత్ వేదికగా జరగనున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత్, టైటిల్ గెలవకపోతే గంభీర్‌పై ఒత్తిడి మరింత పెరిగే అవకాశముంది.

# సిడ్నీ టెస్టులో ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ.. గాయంతో గ్రౌండ్ వీడిన బెన్ స్టోక్స్




సిడ్నీ వేదికగా జరుగుతున్న యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టులో ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. నాలుగో రోజు ఉదయ సెషన్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయంతో మైదానం విడిచిపెట్టాడు. దాంతో ఇంగ్లండ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఆందోళన మొదలైంది. డ్రా దిశగా సాగుతుంది అనుకున్న టెస్టు ఇప్పుడు ఓడిపోయే పరిస్థితి వచ్చింది.ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 127వ ఓవర్ వేస్తున్న సమయంలో స్టోక్స్ అసౌకర్యానికి గురయ్యాడు. కొంతసేపు నడవలేని స్థితిలో కనిపించిన స్టోక్స్, చివరకు మైదానం విడిచిపెట్టాడు. ఈ విషయంపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) స్పందించింది. స్టోక్స్‌కు రైట్ అడక్టర్ మజిల్ స్ట్రెయిన్ ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం అతడిని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.సిరీస్‌లో ఇప్పటికే 3 – 1తో వెనుకబడ్డ ఇంగ్లండ్, సిడ్నీ టెస్టులోనూ వెనుకంజలోనే ఉంది. ఈ సమయంలో కెప్టెన్ ఫిట్‌నెస్ ఇంగ్లండ్‌కు కీలక అంశంగా మారింది. అయితే గాయం ఉన్నప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉందని బోర్డు వర్గాలు స్పష్టం చేశాయి. ఈ యాషెస్ సిరీస్ మొత్తంలోనే గాయాలు ఇంగ్లండ్‌ను తీవ్రంగా వెంటాడుతున్నాయి. మార్క్ వుడ్ బ్రిస్బేన్ టెస్ట్ తర్వాత, జోఫ్రా ఆర్చర్ అడిలైడ్ టెస్ట్ తర్వాత సిరీస్‌కు దూరమయ్యారు. ఇక గస్ అట్‌కిన్సన్ మెల్‌బోర్న్ టెస్టులో హామ్‌స్ట్రింగ్ గాయానికి గురై, సిడ్నీ టెస్ట్‌కు అందుబాటులో లేకపోయాడు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 384 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 567 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో ఆసీస్ 183 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ జట్టు మూడో సెషన్‌లో లీడింగ్‌లోకి వచ్చినప్పటికీ సగం వికెట్లు కోల్పోయింది. యువ బ్యాటర్ జాకబ్ బేతెల్ సెంచరీతో పోరాడుతుండగా.. బెన్ డకెట్, హ్యారీ బ్రూక్ చెరో 42 పరుగులు చేసి అవుటయ్యారు. గాయం కారణంగా వీడిన కెప్టెన్ బెన్ స్టోక్స్ మాత్రం ఐదు వికెట్లు పడినా క్రీజులోకి రాలేదు. 55 ఓవర్లు ముగిసే సమయానికి ఇంగ్లండ్ 228/5 పరుగులు చేసింది.

# ఎల్ఐసీ నుంచి మరో బంపర్ ప్లాన్





కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కస్టమర్లను పెంచుకునే పనిలో పడింది. ప్రైవేట్ బీమా సంస్థలకు పోటీగా ఎదిగేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీలకు దీటుగా నిలిచేందుకు సర్వం ఒడ్డుతోంది. అందులో భాగంగా ఆకర్షణీయమైన ప్లాన్లను ప్రవేశపెడుతోంది. ఎప్పుడూ ఏదోక కొత్త ప్లాన్‌ను తీసుకొస్తూనే ఉంది. ఇప్పటికే ఎల్ఐసీలో అనేక ఇన్స్యూరెన్స్ ప్లాన్లు అందుబాటులో ఉండగా.. తాజాగా మరో నూతన ప్లాన్‌ను ప్రారంభించింది. జీవన్ ఉత్సవ్ పేరుతో లాంచ్ చేసి ఈ ప్లాన్ వివరాలు ఏంటి..? ఇందులో ఎంతవరకు పెట్టుబడి పెట్టాలి..? కాలపరిమితి ముగిసిన తర్వాత ఎంత రాబడి వస్తుంది? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.జీవన్ ఉత్సవ్ పాలసీ వివరాలు–30 రోజుల వయస్సు ఉన్న పిల్లల నుంచి 65 ఏళ్ల పెద్దల వరకు పాలసీ తీసుకోవచ్చు –ఈ నెల 12 నుంచి పాలసీ తీసుకోవచ్చు –కనీసం రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టాలి –గరిష్టంగా ఎంతైనా పెట్టుబడి పెట్టవచ్చు –ప్రతీ వెయ్యి పెట్టుబడికి రూ.40 చొప్పున ప్రతీ ఏటా గ్యారంటీడ్ అడిషన్స్ అందుకోవచ్చు –పాలసీదారుడు మధ్యలో మరణిస్తే పాలసీ మొత్తం సొమ్ముతో పాటు అప్పటివరకు అందించిన గ్యారంటీడ్ అడిషన్స్ నామినీకి అందిస్తారు –ఇక మెచ్యూరిటీ పూర్తైన తర్వాత పాలసీదారుడికి మొత్తం బీమా సొమ్ముతో పాటు గ్యారంటీడ్ అడిషన్స్ కలిపి అందుకోవచ్చు –ప్రతీ ఏటా బీమా సొమ్ముపై 10 శాతం ఆదాయం వస్తుంది –ఇక చక్రవడ్డీ 5.5 శాతం ప్రతీ ఏటా అందుకోవచ్చు –ఈ పాలసీకి మార్కెట్‌తో సంబంధం ఉండదు –జీవితాంతం బీమా రక్షణ ఉంటుంది-సింగిల్ ప్రీమియం వ్యక్తిగత పొదుపు జీవిత బీమా పథకంజీవితాంతం బీమా రక్షణమంగళవారం ఎల్ఐసీ సీఈవో ఆర్.దొరైస్వామి ఈ బీమా పాలసీని ఆవిష్కరించారు. ఈ పాలసీ తీసుకుంటే జీవితాంతం ఆదాయంతో పాటు బీమా రక్షణ పొందవచ్చని స్పష్టం చేశారు. ప్రజలందరూ తీసుకుని బెనిఫిట్ పొందాలని సూచించారు. గత నెలలో ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్, బీమా కవచ్, జన్ సురక్షన్ ప్లాన్లను విడుదల చేసింది. అలాగే బీమా లక్ష్య, స్మార్ట్ పెన్షన్ ప్లాన్లను విడుదల చేసింది.

# మరింత తగ్గనున్న ఈఎంఐలు




2026 సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను 0.50 శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించే సూచనలు కనిపిస్తున్నాయి. క్యాపిటల్ నివేదిక ప్రకారం.. 2025 సంవత్సరంలో వడ్డీ రేట్లను మొత్తం 1.25 శాతం తగ్గించిన తర్వాత కూడా కేంద్ర బ్యాంకు ఇప్పటికీ రేటు తగ్గుదలకు అవకాశం ఉంది. ఇది జరిగితే హోమ్, ఆటో రుణాల లు మరింత తగ్గుతాయి. ప్రస్తుతం రెపో రేటు, కోర్ ద్రవ్యోల్బణం మధ్య వ్యత్యాసం దాదాపు 2.8 శాతం ఉందని నివేదిక పేర్కొంది. గత 7 సంవత్సరాల సగటును పరిశీలిస్తే, ఈ వ్యత్యాసం దాదాపు 1.1 శాతంగానే ఉంది. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం, ఇంత పెద్ద వ్యత్యాసం కారణంగా రేటును తగ్గించడానికి =దీ×కి తగినంత సాంకేతిక కారణాలు ఉన్నాయని నిపుణులు విశ్వసిస్తున్నారు.2025లో వడ్డీ రేటు తగ్గింపుగత సంవత్సరం అంటే 2025లో రిజర్వ్ బ్యాంక్ వృద్ధిని పెంచడానికి వడ్డీ రేట్లను మొత్తం 125 బేసిస్ పాయింట్లు, అంటే 1.25 శాతం తగ్గించింది. సంవత్సరం చివరి నెల, డిసెంబర్‌లో వడ్డీ రేటు కూడా 0.25 శాతం తగ్గించారు. దీని కారణంగా రెపో రేటు 5.25 శాతానికి తగ్గింది. ఇప్పుడు 2026లో ఇది 5 శాతం కంటే తక్కువగా లేదా దగ్గరగా ఉండే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.నిపుణులు భావిస్తున్నట్లు ఈ ఏడాది ఆర్‌బిఐ రేట్లను మరో 0.50 శాతం తగ్గిస్తే, రుణ రేట్లను తగ్గించాలని బ్యాంకులపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది కొత్త, పాత రుణ వినియోగదారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది .ప్రయోజనాలు.. హోమ్, కారు, పర్సనల్ రుణాలకు జువీ×లు తగ్గుతాయి.కార్పొరేట్ రుణాలు: కంపెనీలకు చౌకైన రుణాలు వ్యాపార విస్తరణకు సహాయపడతాయి.ఖీణ రేట్లు: ఖీణ హోల్డర్లు అందుకునే వడ్డీ కూడా కొద్దిగా తగ్గవచ్చు.వడ్డీ రేటు తగ్గింపు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.నివేదిక ప్రకారం.. వడ్డీ రేట్ల తగ్గింపు, ప్రభుత్వ సంస్కరణలు దేశ +ఖూ వృద్ధికి తోడ్పడతాయి. ఇది బ్యాంకుల పనితీరును మెరుగుపరుస్తుంది, క్రెడిట్ పరిస్థితులను మెరుగుపరుస్తుంది. ముడి చమురు ధరలు 65 డాలర్ల చుట్టూ ఉంటాయని అంచనా వేయడంతో ద్రవ్యోల్బణం ముప్పు కూడా తక్కువగా కనిపిస్తోంది, ఇది రేటు తగ్గింపుకు అనుకూలంగా బలమైన వాదన ఉంది.

# కేవలం 2 నిమిషాల్లోనే రూ.162 కోట్లు నష్టపోయిన డిమార్ట్ యజమాని రాధాకిషన్ దమాని




మంగళవారం స్టాక్ మార్కెట్ క్షణతతో ట్రేడయ్యింది. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రెండూ రెడ్ జోన్‌లో ఉన్నాయి. ఈ క్షణత మధ్య మార్కెట్ ప్రారంభమైన వెంటనే ట్రెంట్ షేర్లు కుప్పకూలాయి. స్టాక్ అకస్మాత్తుగా 8% కంటే ఎక్కువ పడిపోయింది. అలాగే ప్రముఖ పెట్టుబడిదారు రాధా కిషన్ దమాని కేవలం రెండు నిమిషాల్లో రూ.162 కోట్లు కోల్పోయి అతిపెద్ద దెబ్బను చవిచూశారు.ఒక్క క్షణంలో కుప్పకూలిన టాటా షేర్లు:దలాల్ స్ట్రీట్‌లో అనుభవజ్ఞుడైన వాల్యూ ఇన్వెస్టర్, డిమార్ట్ యజమాని రాధాకిషన్ దమాని మంగళవారం స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ ప్రారంభమైన నిమిషాల్లోనే ట్రెంట్ షేర్లు 8% కంటే ఎక్కువ పడిపోయడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. టాటా గ్రూప్ రిటైల్ యూనిట్ అయిన ట్రెంట్ స్టాక్ మంగళవారం భారీ అమ్మకాలను చూసింది.ల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత ?ధర రూ.4000కి పడిపోయిందిమనం చీూజు డేటాను పరిశీలిస్తే ట్రెంట్ లిమిటెడ్ షేరు రూ.4208 వద్ద ప్రారంభమైంది. దాని మునుపటి ముగింపు ధర రూ.4417 నుండి గణనీయంగా పడిపోయింది. ఆపై అకస్మాత్తుగా రూ.4060కి పడిపోయింది. ట్రేడింగ్ ప్రారంభమైన రెండు నిమిషాల్లో ఇది 8.35% భారీ పతనం. షేరు పతనం కారణంగా కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా పడిపోయింది. మధ్యాహ్నం సమయానికి ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.1.45 లక్షల కోట్లకు పడిపోయింది.ప్రముఖ పెట్టుబడిదారుడు, దేశంలోని అత్యంత ధనవంతులైన బిలియనీర్లలో ఒకరైన రాధాకిషన్ దమానీ తన పెట్టుబడి సంస్థ డ్రైవ్ ట్రేడింగ్, రిసార్ట్స్ ద్వారా ట్రెంట్‌లో 43,98,204 ఈక్విటీ షేర్లను కలిగి ఉన్నారు. ఈ షేర్ల సంఖ్య అతనికి కంపెనీలో 1.24% వాటాను ఇస్తుంది. మంగళవారం ప్రారంభ ట్రేడింగ్ సమయంలో ఈ టాటా స్టాక్ పతనంతో అతని వాటా విలువ రూ.162.65 కోట్లు తగ్గింది. ఇది కేవలం రెండు నిమిషాల్లోనే రూ.1,948.32 కోట్ల నుండి రూ.1,785.67 కోట్లకు పడిపోయింది.ట్రెంట్ షేర్లు కుప్పకూలిపోవడానికి ఇందుకేనా?ట్రెంట్ షేర్లలో పదునైన క్షణతకు గల కారణాల విషయానికొస్తే, డిసెంబర్ త్రైమాసికంలో వృద్ధి వేగంపై పెట్టుబడిదారులు స్పందించిన తర్వాత పడిపోయింది. కంపెనీ బలమైన వృద్ధిని నమోదు చేస్తూనే ఉన్నప్పటికీ, వార్షిక ఆదాయ వృద్ధి గత మూడు నెలలతో పోలిస్తే ఎటువంటి మెరుగుదల చూపలేదు. ఇది కొంతమంది పెట్టుబడిదారులను లాభాలను బుక్ చేసుకోవడానికి ప్రేరేపించింది.గత నాలుగు త్రైమాసికాలుగా ధర–ఆదాయ నిష్పత్తి 50 కంటే ఎక్కువగా ఉండటం వల్ల కూడా ఈ స్టాక్ ఒత్తిడిని ఎదుర్కొంది. అలాంటి సందర్భాలలో స్వల్ప నిరాశ లేదా వృద్ధిలో మెరుగుదల లేకపోవడం కూడా స్టాక్ ధరలో గణనీయమైన తగ్గుదలకు దారితీస్తుంది.(గమనిక– స్టాక్ మార్కెట్లో ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవడం మంచిది.)

గురువారం,
జనవరి 08, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# హైకోర్టుకు రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్ర నిర్మాతలు



తెలుగు రాష్ట్రాల్లో ట్కిట్ ధరల పెంపు, అదనపు షోలకు అనుమతి కోరుతూ రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్రాల నిర్మాతలు హైకోర్టుకు వెళ్లారు. సంక్రాంతి సందర్భంగా ఈ రెండు భారీ చిత్రాలు విడుదల కానుండగా.. నిర్మాతలు హైకోర్టుకు అప్పీలు చేశారు. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాల ట్కిట్ ధరలు పెంచుకోవడానికి, ప్రత్యేక షోలకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను నిర్మాతలు కోరారు. అయితే.. ట్కిట్ ధరలు పెంచకుండా, అదనపు షోలకు అనుమతి ఇవ్వకుండా గతంలో సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిర్మాతలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను తాత్కాలికంగా సస్పెండ్ చేయాలని అప్పీల్లో కోరారు. ట్కిట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం హెూంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు హైకోర్టు దృష్టికి తీసుళ్లారు.ఈ విజ్ఞప్తిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకునేలా హెూంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. ఈ రెండు పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని నిర్మాతల తరపు న్యాయవాదులు అభ్యర్థించగా.. హైకోర్టు నిరాకరించింది. దీంతో.. ఇవాళ విచారణ జరిగే అవకాశం ఉంది. ఇక.. జనవరి 9న ప్రభాస్ 'రాజాసాబ్, 12న మన శంకరవరప్రసాద్ గారు.. ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ క్రమంలోనే.. టిట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం హైకోర్టుకు వెళ్లారు. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ జరగనున్నట్లు తెలుస్తోంది.ఇదెలా ఉంటే.. ది రాజాసాబ్ సినిమా యూనిట్ ఇప్పటికే టిట్ ధరల పెంపు విషయమై హెూంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా విడుదల కానుంది. రిలీజ్ కు ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్ లను ఏర్పాటు చేసేందుకు చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తుంది. తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టిట్ ధరను సింగిల్ స్క్రీన్ లలో రూ.800.. మల్టీప్లెక్స్ లలో రూ.1000 పన్నులతో కలిపి పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్ లో రూ.105 పనులతో కలిసి పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. ఈ విషయంపై ఈరోజు విచారణ జరగనుంది.

# బ్యూటిపుల్ లుక్‌లో రకుల్

రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ ఒకప్పుడు టాలీవుడ్‌లో వరస సినిమాలతో ఇండస్ట్రీనే షేక్ చేసింది. కానీ ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. దీంతో బాలీవుడ్ చక్కేసి అక్కడ తన సినిమాలు చేస్తూ బిజీ అయిపోయింది.అందాల చిన్నది రకుల్ ప్రీత్ సింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే టాలీవుడ్ అభిమానులను ఆకట్టుకుని, ఫేవరెట్ నటిగా తన మార్క్ చూపెట్టింది.అందాల చిన్నది రకుల్ ప్రీత్ సింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే టాలీవుడ్ అభిమానులను ఆకట్టుకుని, ఫేవరెట్ నటిగా తన మార్క్ చూపెట్టింది.ఇక ఈ ముద్దుగుమ్మ సందీప్ కిషన్ సరసన వెంకటాద్రి సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ అంతగా హిట్ అవ్వలేదు, అయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం అవకాశాలు క్యూ కట్టాయి అని చెప్పాలి. దీంతో ఈ అమ్మడు వరసగా సినిమాల్లో నటించింది.ఇక ఈ ముద్దుగుమ్మ సందీప్ కిషన్ సరసన వెంకటాద్రి సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ అంతగా హిట్ అవ్వలేదు, అయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం అవకాశాలు క్యూ కట్టాయి అని చెప్పాలి. దీంతో ఈ అమ్మడు వరసగా సినిమాల్లో నటించింది.ముఖ్యంగా ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ సరైనోడు, రామ్ చరణ్ సరసన ధృవ, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, రారండోయ్ వేడుక చూద్దాం, కొండ పొలం_రటం. ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ సినిమాలన్నీ చాలా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాయి.



ముఖ్యంగా ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ సరైనోడు, రామ్ చరణ్ సరసన ధృవ, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, రారండోయ్ వేడుక చూద్దాం, కొండ పొలం_రటం. ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ సినిమాలన్నీ చాలా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాయి.ఇక ఒకప్పుడు స్టార్ హీరోల సరసన వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుల్లింది. కానీ తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చక్కేసింది. అక్కడ కూడా వరసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. అంతే కాకుండా అక్కడే బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకుంది.ఇక ఒకప్పుడు స్టార్ హీరోల సరసన వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుల్లింది. కానీ తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చక్కేసింది. అక్కడ కూడా వరసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. అంతే కాకుండా అక్కడే బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకుంది.క ఈ అమ్మడు వివాహం తర్వాత ఓ వైపు సినిమాలు మరో వైపు బిజినెస్ వ్యవహారాలు చూసుకుంటూ బిజీగా గడిపేస్తుంది. తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో పింక్ కలర్ లహెంగాలోని బ్యూటిపుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.ఇక ఈ అమ్మడు వివాహం తర్వాత ఓ వైపు సినిమాలు మరో వైపు బిజినెస్ వ్యవహారాలు చూసుకుంటూ బిజీగా గడిపేస్తుంది. తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో పింక్ కలర్ లెహెంగాలోని బ్యూటిపుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

# ఆ డైరెక్టర్‌లా ఎవ్వరూ చేయలేరు.



సంగీత దర్శకుడు తమన్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇటీవల తమన్ మ్యూజిక్ అందించిన సినిమాలన్నీ మంచి విజయాలను అందుకున్నాయి. ఇటీవలే పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు తమన్, అలాగే బాలకృష్ణ నటించిన అఖండ 2కు అదిరిపోయే మ్యూజిక్ అందించారు తమన్. అలాగే తమన్ కొన్ని ఇంటర్వ్యూలో బిజీగా ఉన్నారు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో తమన్ చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఈ ఇంటర్వ్యూలో సంగీత పరిశ్రమలోని పోటీ, తెలుగు చిత్రసీమ గొప్పదనం గురించిఆసక్తికర కామెంట్స్ చేశారు. ఓజీ సినిమా ప్రజల సినిమా అని, దానిని వారు సొంతం చేసుకున్నారని తమన్ అన్నారు. ఈ చిత్రాన్ని ఎలాగైనా గెలిపించాలని అభిమానులు నిశ్చయించుకున్నారని, టీ–షర్టులు, హెడ్‌బ్యాండ్‌లు, కటానాలు వంటి వస్తువులను తయారుచేసుకుని ప్రచారం చేశారని తమన్ అన్నారు. ఇది తమపై పెద్ద బాధ్యతను మోపిందని తమన్ చెప్పారు.17 ఏళ్ల అమ్మాయి గర్భవతి అని చూపించా.. నాపై కేసులు వేశారు: దర్శకుడు త్రివిక్రమ్ తనకు ఓజీ లాంటి సినిమాలు కాదని, పవన్ కళ్యాణ్ అనే పెద్ద బాధ్యతను అప్పగించారని తమన్ అన్నారు. వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో వంటి చిత్రాల ద్వారా ఆ బాధ్యతను స్వీకరించానని, దానిని జాగ్రత్తగా నిలబెట్టుకుంటానని త్రివిక్రమ్‌కు చెప్పినట్లు తెలిపార తమన్. తమిళ సంగీతానికి తమ సమాధానంగా జైలర్, లియో, బీస్ట్ వంటి సినిమాల పేర్లను ప్రస్తావించడంపై తమన్ వివరణ ఇచ్చారు. తాను ఎవరినీ విమర్శించడం లేదని, కొత్తతరం సంగీతాన్ని, వినూత్నమైన అంశాలను అందించాలనే తపన తనకు ఉందని చెప్పారు. తాను మొదట ప్రోగ్రామర్‌నని, సంగీత దర్శకుడిగా కాకుండా, కంప్యూటర్లతో గడిపే వ్యక్తిగా ఎప్పుడూ అప్‌గ్రేడ్ అవుతూ, నేర్చుకునే పనిలో ఉంటానని తమన్ అన్నారు.ఆ సినిమా నుంచి తప్పుకుంటా అని చెప్పా.. అది క్లాసిక్ అవుతుందని అప్పుడే చెప్పా..: కృషవంశీనేర్చుకోవడం ఆపితే, ఉనికిని కోల్పోతావు అనే సిద్ధాంతాన్ని తాను నమ్ముతాను తెలిపారు. సంతోష్ నారాయణ్ కల్కిలో అద్భుతమైన సంగీతం అందించారు..ఆయన నుంచి కూడా నేను నేర్చుకుంటాను.. ఇలా తాను ఇతరుల పనిని స్ఫూర్తిగా తీసుకుంటానని తమన్ చెప్పుకొచ్చారు. అనిరుధ్ రవిచందర్‌తో తమన్‌కు పోటీ ఉందని, అందువల్లే తమన్ ఆయన్ను ఛాలెంజ్ చేశారని కొందరు భావించడంపై తమన్ స్పందించారు. సంగీతంతో పాటు వ్యక్తిత్వం కూడా చాలా ముఖ్యమని, అనిరుధ్ గొప్ప వ్యక్తిత్వం ఉన్నవాడని, చాలా కూల్ పర్సన్ అని తమన్ ప్రశంసించారు.

# హ్యాండ్ రైటింగ్‌తోనే మేగజైన్ నడిపిన స్టార్ రైటర్



ఆయనలోని సృజనాత్మకతకు బీజం ఆయన చదువుకునే రోజుల్లోనే పడింది. ఒకవైపు చదువుకుంటూనే, మరోవైపు తోటి విద్యార్థులను ఉత్సాహపరిచేలా ఆయన ఒక సాహసం చేశారు. ఎటువంటి ప్రింటింగ్ మిషన్లు, పెద్ద పెద్ద ఆఫీసులు లేకుండానే ఒక పత్రికను నడిపారు. అది కూడా కేవలం తన చేతి రాతతో! ఒక చిన్న గ్రామంలోని పాఠశాల గదుల మధ్య పుట్టిన ఆ పత్రికే ఆయనను ఇవాళ గ్లోబల్ స్టార్‌గా నిలబెట్టింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన తన చిన్ననాటి 'ఎడిటర్ణ అవతారం గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఆ లిఖిత పత్రిక విశేషాలేంటో తెలుసుకుందాం.వార్తా వాహిని ఉ అక్షరాల వెల్లువ.స్కూల్ రోజుల్లోనే చంద్రబోస్ తన మిత్రులతో కలిసి 'వార్తా వాహిని' అనే పేరుతో ఒక లిఖిత పత్రికను ప్రారంభించారు. అప్పట్లో నేటిలా కంప్యూటర్లు, డిజిటల్ ప్రింటింగ్ అందుబాటులో లేవు. కానీ ఆయనలోని ఉత్సాహం మాత్రం ఆకాశాన్ని తాకేది. వాళ్ల ఊరిలో జరిగే విశేషాలు, ఇతర విషయాలతో కూడిన వార్తలు రాసి ఓ పత్రిక తయారుచేసి ఆ ఊరి గ్రంథలయంలో వేసేవారట. దానికి ఆయనే సంపాదకుడిగా వ్యవహరించేవారు. ప్రతి పేజీని తన చేతి రాతతో తీర్చిదిద్ది, దానికి రంగుల పెన్సిళ్లతో బొమ్మలు వేసి ఒక మేగజైన్ లా తయారు చేసేవారు. ఆయన అక్షరాలను పేర్చే తీరు, సమాచారాన్ని అందించే విధానం చూసి అప్పట్లోనే ఊర్లో అందరూ ఆశ్చర్యపోయేవారట.అయితే ఒకరోజు ఎలాంటి వార్తలు లేకపోవడంతో కొన్ని కల్పిత వార్తలు రాయడం వల్ల ఊర్లో అందరూ వచ్చి గొడవపడ్డారంట. దాంతో చంద్రబోస్? తండ్రి ఆయనను కోప్పడ్డారట. ఇక చేసేది లేక అనివార్య కారణాల వల్ల తన లిఖిత పత్రికను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారట చంద్రబోస్?. ఆయన స్వయంగా ఈ విషయాన్ని పంచుకుని ఆనాటి విషయాలను సరదాగా చెప్పుకొచ్చారు. ఇప్పటికీ ఆ జ్ఞాపకాలు తనను ఉత్సాహపరుస్తాయని అన్నారు.తన కలం నుంచి జాలువారే ప్రతి పాటలోనూ ఆనాటి స్వచ్ఛత, మట్టి వాసన ఉండటానికి కారణం ఆయన పునాది అంత బలంగా ఉండటమే. కష్టాలను చూసి వెనకడుగు వేయకుండా, అందుబాటులో ఉన్న వనరులతోనే అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన నిరూపించారు.చంద్రబోస్ ప్రయాణం ప్రతి విద్యార్థికి ఒక పెద్ద పాఠం. మనిషిలో ప్రతిభ ఉంటే అది ఏ రూపంలోనైనా బయటకు వస్తుంది 'వార్తా వాహిని' ఒక నిదర్శనం. ఆస్కార్ స్థాయికి ఎదిగినా, తన మూలాలను మర్చిపోకుండా చిన్ననాటి స్మృతులను పంచుకోవడం ఆయన గొప్పతనం.



# మోడ్రన్ డ్రెస్‌లో బిగ్‌బాస్ బ్యూటీ

బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షో ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నవారిలో ప్రియాంక జైన్ ఒకరు. మౌనరాగం వంటి సీరియల్స్ లో నటించి ఫేమస్ అయిన ఈ బ్యూటీ బిగ్‌బాస్ తెలుగు సీజన్– 7 లో కంటెస్టెంట్ గా ఎంట్రీ ఇచ్చింది బిగ్ బాస్ కప్పు గెలవకపోయినా తన ఆట, మాటతీరుతో బుల్లితెర ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది ప్రియాంక. ఇక హౌస్ నుంచి బయటకు వచ్చాక పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లో సందడి చేస్తోందీ అందాల తార.బిగ్ బాస్ కప్పు గెలవకపోయినా తన ఆట, మాటతీరుతో బుల్లితెర ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది ప్రియాంక. ఇక హౌస్ నుంచి బయటకు వచ్చాక పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లో సందడి ఉంది. ఆమె షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుందిసోషల్ మీడియాలో ప్రియాంకకు ఫుల్ క్రేజ్ ఉంది. ఆమె షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుందితన్ ఇన్ స్టా గ్రామ్ లో కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది ప్రియాంక. అందులో ఆమె గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్సులో తళుక్కుమందితాజాగా తన్ ఇన్ స్టా గ్రామ్ లో కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది ప్రియాంక. అందులో ఆమె గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్సులో తళుక్కుమందర్భంగా భుజంపై తాబేలు పెట్టుకొని ఫొటోలకు పోజులిచ్చింది ప్రియాంక. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట బాగా వైరల్ గా మారాయిఇదే సందర్భంగా భుజంపై ఫొటోలు ఇప్పుడు నెట్టింట బాగా వైరల్ గా మారాయి ప్రియాంక ఫొటోలను చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. మేడమ్ రూటే సపరేటు.. తాబేలుతో పోజులివ్వడం వేరే లెవెల్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.ప్రియాంక ఫొటోలను చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. మేడమ్ రూటే సపరేటు.. తాబేలుతో పోజులివ్వడం వేరే లెవెల్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# అతనికి అవకాశాలు ఇప్పించింది నేనే



చక్రవాకం సీరియల్ ద్వారా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నాడు నటుడు ఇంద్రనీల్. పలు సీరియల్స్ తో పాటు సినిమాలతోనూ మెప్పించారు ఇంద్రనీల్. చాలా కాలం తర్వాత ఇంద్రనీల్ తాజాగా శంబాల సినిమాతో మెప్పించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించి మెప్పించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంద్రనీల్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన వ్యక్తిగత,సినీ_రీర్ గురించి ఆసక్తికర విషయాలతో పాటు.. తన భార్య మేఘన అందించిన అసాధారణ మద్దతు, నటుడు సాగర్‌తో గతంలో ఉన్న విభేదాలు, సహనటులతో తన అనుబంధాలు ఇలా అన్ని వివరించాడు ఇంద్రనీల్.17 ఏళ్ల అమ్మాయి గర్భవతి అని చూపించా.. నాపై కేసులు వేశారు: దర్శకుడు తేజఇంద్రనీల్ తన భార్య మేఘన వల్లనే తన తల్లిదండ్రులతో తన బంధం మరింత బలపడిందని, ఆమె తన జీవితంలో లేకపోతే తాను అనేక సమస్యలను అధిగమించేవాడిని కాదని ఇంద్రనీల్ తెలిపారు. మేఘన తనను ప్రేమించడానికి కారణం, చక్రవాకంలోని ప్రీతి అమీన్‌తో తాను నటించిన ఒక రొమాంటిక్ పాట సీన్ అని వెల్లడించారు. సాగర్‌తో తన బంధం గురించి మాట్లాడుతూ, ఇంద్రనీల్ గతంలో వారి మధ్య కోల్డ్ వార్ ఉందని తెలిపారు. సాగర్‌ను మంజుల నాయుడు గారికి పరిచయం చేసి, చక్రవాకంలో అవకాశం ఇప్పించింది తానేనని ఇంద్రనీల్ అన్నారు. సాగర్‌కు డ్రైవింగ్ నేర్పించిన దగ్గర నుండి వారిద్దరి మధ్య బలమైన స్నేహం ఉండేదని, అయితే మొగలిరేకులు సీరియల్ చిత్రీకరణ సమయంలో కొన్ని ప్రొడక్షన్ వాల్యూస్ కారణంగా చిన్నపాటి విభేదాలు వచ్చి, కొంత కాలం దూరంగా ఉన్నామని తెలిపాడు ఇంద్రనీల్.జువీ× కట్టలేదని దాన్ని తీసుళ్లారు.. ఎన్నో కష్టాలు చూశా.. ఎమోష్నలైన జబర్దస్త్ నరేష్మొగలిరేకులులోనిదయా పాత్ర చనిపోయినప్పుడు సాగర్ తనను కలిసి కౌగిలించుకుని మాట్లాడారని, అప్పటి నుంచి వారి బంధం మళ్లీ బలపడిందని ఇంద్రనీల్ తెలిపారు. వారిద్దరూ కలిసి హైదరాబాద్‌లోని తెలుగుతల్లి విగ్రహం వద్ద ఒక పెద్ద బస్సు ప్రమాదం నుండి త్రుటిలో తప్పించుకున్న సంఘటనను కూడా గుర్తు చేసుకున్నారు. చక్రవాకంలో ప్రీతి అమీన్, మొగలిరేకులులో మేధా గురించి అడిగినప్పుడు, ఇంద్రనీల్ ఇద్దరూ తనతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఇటీవల ప్రీతి అమీన్‌తో ఒక షో చేశామని, 20 ఏళ్ల తర్వాత కలిసినా వారి స్నేహం చెక్కుచెదరలేదని అన్నారు. ప్రీతి అమీన్‌తో ఎక్కువ రొమాంటిక్ సన్నివేశాలు చేశానని ఇంద్రనీల్ చెప్పుకొచ్చారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com